PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 45 సంచిక : 52 | విజయవాడ, సోమవారం 22 సెప్టెంబర్ 2025 | 6 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Monday 22 September 2025 | Rs

శ్రీశైలానికి పోటెత్తుతున్న వరద

- 10 గేట్ల ద్వారా నీటి విడుదల

3

గాజాలో ఇజ్రాయిల్ దాడుల్లో చనిపోయిన చిన్నారుల స్మారకార్థం సారాజేవోలో శాంతికపోతాలు ఎగురవేస్తున్న బాలలు

5

పాలస్తీనాకు దేశంగా బ్రిటన్ గుర్తింపు

- కెనడా, ఆస్ట్రేలియా కూడా

గనుల రాయల్టీ ప్రైవేటుకు...

- 'గ్రానైట్' వసూళ్లను దక్కించుకున్న ఎఎంఆర్
- రు.1130 కోట్లకు టెండర్

ప్రజాశక్తి- ఒంగోలు బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం పిపిపి పద్దతుల్లో పరుగులు పడుతోంది. మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించడంపై రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేకత వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా, గనుల శాఖ నిర్వహించే కీలక బాధ్యతలను కూడా ప్రైవేటుకు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిలో భాగంగా గ్రానైట్ గనులకు సంబంధిచిన రాయల్టీ వసూళ్లను ప్రైవేటుకు అప్పగించింది. ప్రస్తుతానికి గ్రానైట్‌కు సంబంధించే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ , రాన్నున రోజుల ఇతర తవ్వకాలకు కూడా విస్తరించే అవకాశం ఉందని సమాచారం. ప్రపంచ ప్రఖ్యాతిగడించిన ప్రకాశం జిల్లా చీమకుర్తితోపాటు బాపట్ల జిల్లాలోని బల్లికురవ ప్రాంత గ్రానైట్ క్వారీలనుంచి రాయల్టీ వసూలు చేసుకునే బాధ్యతను ఏఎంఆర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ దక్కించుకుంది. . రాయల్టీ టెండర్లను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించగా ఏఎంఆర్ సంస్థ రెండేళ్లకుగానూ రూ.1130 కోట్లతో టెండరు దక్కించుకుంది. ఇక వీరికి ఎంత ఆదాయం వస్తుందనేవారి వసూళ్లను బట్టి ఉంటుంది. ప్రభుత్వానికి చెల్లించాల్సిన మొత్తం పోగా మిగిలేదంతా వారి లాభం కిందనే ఉండనుంది. అక్టోబరు నుంచీ ఈ సంస్థ రాయల్టీ వసూళ్లను చేపట్టనుంది. ఇప్పటిదాకా

గనుల లీజులు, తనిఖీలు, పర్యవేక్షణ, మొదలు రాయల్టీ వసూలు చేయడం వరకు అన్ని బాధ్యతలు మైనింగ్ శాఖ చూసేది. కీలకమైన రాయల్టీ వసూళు ప్రైవేటుకు అప్పగించడంతో క్రమేణా ఇతర పనుల నుండి కూడా ఆ శాఖను తప్పించే అవకాశం ఉందని భావిస్తున్నారు. రాయల్టీ వసూలు చేయడం ద్వారా గ్రానైట్ ఉత్పత్తి, నాణ్యత తదితర విషయాలపై మైనింగ్ శాఖకు నియంత్రణ ఉండేదని, భవిష్యత్తులో అటువంటిదేమి ఉండదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఎన్ని క్వారీలు...?

చీమకుర్తి ప్రాంతంలో గెలాక్సీగ్రానైట్ ఉంది. విదేశాలకు ఎగుమతి అవుతోంది.ఇక్కడ 42 క్వారీలున్నాయి.చిన్నాపెద్ద క్వారీలు కలిపి నెలకు 25 వేల క్యూటిక్‌మీటర్లకుపైగానే రాయి వస్తోంది. బల్లికురవ వద్ద కూడా 20కిపైగా ఉన్నాయి. 10 నుంచీ 15 వేల క్యూబిక్ మీటర్లు రాయి వస్తోంది. సంతమాగులూరు మండలం గురిజేపల్లి వద్ద మరో 10వేల క్యూబిక్‌మీటర్లురాయి తీస్తారు. అంతా కలిపి నెలకు 50వేల క్యూబిక్‌మీటర్లు రాయి వస్తోంది.రాయి సైజును బట్టి ప్రస్తుతం రాయల్టీ రూ.3 వేల నుంచీ రూ.6500 వరకూ ఉంటుంది. ఏటా రాయల్టీ రూపంలో రూ.450 కోట్లు వరకూ వసూలవుతోంది. ఇప్పుడు ఎఎంఆర్ సంస్థ 1130 కోట్లరూపాయలకు రెండు సంవత్సరాల కోసం టెండర్ దక్కించుకుంది. అంటే రెండు సంవత్సరాల్లో అంతకన్నా ఎక్కువ మొత్తాన్ని ఆ సంస్థ వసూలు చేయాల్సిఉంది. దీంతో రాయల్టీ వసూళ్లకోసం ఆ సంస్థ ఎటువంటి విధానాలు అమలు చేస్తుందన్నది చర్చనీయాంశంగా మారింది. భవిష్యత్‌లోఅంతా ఈ సంస్థల చేతుల్లోకి వెళ్లినా వెళ్ళొచ్చనే చర్చ సాగుతోంది. అటు మైనింగు అధికారుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ఆందోళనగానే ఉంది. ఏం జరుగుతుందోచూడాలనే భావనలో అధికారులున్నారు. తమ పాత్ర రానున్న

మిగతా 5లో

30 నాటికి ఎస్ఐఆర్ అమలుకు సిద్ధంగా ఉండండి

- రాష్ట్రాల ఎన్నికల అధికారులకు ఇసి ఆదేశం

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు ఎన్నికల సంఘం (ఇసి) వేగంగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఈ నెల 30 నాటికి ఎస్ఐఆర్ అమలుకు సిద్ధంగా ఉండాలని అన్ని రాష్ట్రాల ఎన్నికల అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ఈ నెల ప్రారంభంలో దేశరాజధానిలో జరిగిన రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సిఇఓ) సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. దీని ప్రకారం అక్టోబర్, నవంబర్‌ల్లో దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ సమావేశంలో ముందుగా 10 నుంచి 15 రోజుల్లో ఎస్ఐఆర్‌కు సిద్ధంగా ఉండాలని కోరిన ఎన్నికల సంఘం మరింత స్పష్టత కోసం ఈ నెల 30 నాటికి సిద్ధంగా ఉండాలని పేర్కొంది. రాష్ట్రాల్లో చివరిసారిగా జరిగిన ఎస్ఐఆర్ తరువాత ప్రచురించిన ఓటర్ల జాబితాలను సిద్ధంగా ఉంచుకోవాలని కూడా సిఇఓలకు తెలిపింది. దీంతో అనేక రాష్ట్రాల సిఇఓలు ఇప్పటికే తమ రాష్ట్రాల్లో చివరి ఎస్ఐఆర్ తరువాత ప్రచురించిన ఓటర్ల జాబితాలను తమ వెబ్‌సైట్లలో ఉంచారు. ఢిల్లీ ఇసిఓ వెబ్‌సైట్‌లో 2008 నాటి ఓటర్ల జాబితా ఉంది. ఉత్తరాఖండ్‌లో 2006 ఓటర్ల జాబితా ఉంచారు. చివరిసారిగా జరిగిన ఎస్ఐఆర్‌నే కటాఫ్ డేట్‌గా పరిగణనలోకి తీసుకుంటారు. ఎక్కువ రాష్ట్రాల్లో 2002 నుంచి 2004 మధ్య చివరిసారిగా ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహించారు. ప్రస్తుతం బీహార్‌లో 2003 ఓటర్ల జాబితాను ఎస్ఐఆర్ కోసం ఉపయోగిస్తున్నారు. బీహార్ ఎస్ఐఆర్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అయినప్పటికీ దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను అమలు చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. వచ్చే ఏడాది కాలంలో బీహార్‌తో పాటు తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

సమస్యలపై సమరశీల పోరాటాలు

అక్టోబర్‌లో కేంద్ర మంత్రుల నివాసాల వద్ద పది రోజులపాటు ఆందోళన

- ఉద్యోగ, కార్మిక, కర్షక ఐక్య సంఘటన నిర్మించాలి
- బహిరంగ సభలో ఎఆర్ సింధు పిలుపు

విజయవంతంగా ముగిసిన ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర 11వ మహాసభ

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని, అక్టోబర్‌లో కేంద్ర మంత్రుల నివాసాల వద్ద పది రోజులపాటు ఆందోళన నిర్వహించాలని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎఆర్ సింధు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఉద్యోగ, కార్మిక, కర్షక ఐక్య సంఘటన నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ 11వ రాష్ట్ర మహాసభలో భాగంగా ఒంగోలులోని కొత్త మార్కెట్ సెంటర్ వద్ద ఆదివారం జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. తనకు తాను విశ్వగురువుగా ప్రకటించుకున్న మోడీ... దేశం వికసిత్ భారత్‌గా వెలిగిపోతోందని, ఆయన అడుగుల్లో నడిస్తోన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం స్వర్ణాంధ్రగా వికసిస్తోందని గొప్పలు చెప్పుకొంటున్నారని విమర్శించారు. దేశంలో పోషకాహారం అందని 80 శాతం ప్రజల గురించి, 50 శాతం బాలల గురించి, రక్తహీనతకు గురవుతున్న 70 శాతం మహిళల గురించి, ఏటా మరణిస్తున్న 75 లక్షల మంది బాలల గురించి, పౌష్టికాహార లోపంతో ప్రతిరోజూ మరణిస్తోన్న 70 వేల పసికందుల గురించి వీరి జవాబు చెప్పాలని నిలదీశారు. కేవలం గౌరవ వేతనం పొందుతూ దేశ వ్యాప్తంగా పేదలకు పోషకాహారం అందిస్తూ సామాజిక బాధ్యతగా సేవ చేస్తోన్న అంగన్‌వాడీలకు కనీస వేతనంతోపాటు

బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎఆర్ సింధు

తగిన గౌరవం దక్కాలంటే ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో కనీస వేతనం సాధించేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తికీ పోషకాహారం, విద్య, వైద్యం వంటి ప్రాథమిక అవసరాలు కల్పించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌లో, మిడ్ డే మీల్స్‌లో, రేషన్‌లో కోత విధిస్తుండడం శోచనీయమన్నారు. ఎస్మా వంటి నిర్బంధాలు ఎదిరించి ఎన్నో విజయాలు సాధించిన ఉద్యమ స్ఫూర్తితో అంగన్‌వాడీలు, స్కీమ్ వర్కర్లు తమ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.



బేబీరాణి

సుబ్బరావమ్మ

నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా జి బేబీరాణి, కె సుబ్బరావమ్మ

కార్మిక వర్గం ఏదైనా సాధించగలదు : సిహెచ్ నర్సింగరావు

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ

మిగతా 2లో

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించండి

- ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి
- సిపిఎం రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్
- పిపిపికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు పిలుపు

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన మెడికల్ కళాశాలల పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్యం కొనసాగించాలని కోరారు. విజయవాడ బాలోత్సవ భవన్‌లో ఆదివారం ఈ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దేశంలో ఎక్కడ లేని విధంగా వైద్య విద్యను పిపిపి పద్ధతిలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం తీసుకుందని సమావేశం పేర్కొంది. ఈ నిర్ణయం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. విలువైన ప్రజాధనాన్ని ప్రైవేట్ వారికి అతి చౌకగా కట్టబెట్టే పిపిపి విధానం వైద్యరంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించడంలో భాగమని విమర్శించింది. దీనికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు చేస్తున్న ఐక్య ఉద్యమాలకు రాజకీయ పార్టీలు, మేధావులు అండగా నిలవాలని పిలుపునిచ్చింది.

సభకు అధ్యక్షత వహించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో ప్రారంభమైన కళాశాలలను ప్రైవేట్‌పరం చేయడం దారుణమని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం పిపిపి విధానానికి కొత్త భాష్యం చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని, ప్రభుత్వ రంగంలోనే ఉంటుందని, కేవలం నిర్మాణాలు మాత్రమే ప్రైవేట్ చేస్తోందని చెప్పి సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మెడికల్ కాలేజీల భవనాల నిర్మాణాలను కొంతవరకు పూర్తి చేసిందని, వాటిని చూపకుండా ఖాళీ స్థలాలను చూపిస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. ప్రైవేట్‌పరం చేయాలనుకున్న కళాశాలలు 30 నుంచి 50శాతం నిర్మాణం పూర్తయ్యాయని వివరించారు. ప్రజా ధనంతో సేకరించిన స్థలాలను,

మిగతా 5లో

మరో 24 గంటల్లో అల్పపీడనం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రానున్న 24 గంటల్లో ఉత్తర బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్‌జైన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈశాన్య బంగాళాఖాతం మీదుగా సముద్ర మట్టానికి సగటున 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందన్నారు. ఈనెల 26న దక్షిణ ఒడిశా - ఉత్తరాంధ్ర తీరాలకు ఆనుకుని వాయువ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. 27న దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్‌జైన్ తెలిపారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వేటకు వెళ్లిన మత్స్యకారులు బుధవారం లోపు తిరిగి రావాలని సూచించారు. ఈనెల 22న శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

అమల్లోకి కొత్త జిఎస్టి

- ఉత్తర్వులు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కొత్త జిఎస్టి విధానం సోమవారం నుంచి అమల్లోకి రానుంది. ఇందుకు సంబంధించిన పలు జిఓలను (జిఓ నం.. 344 నుండి 354 వరకు) వాణిజ్య, పన్నుల శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్‌కుమార్ శనివారం అర్ధరాత్రి విడుదల చేశారు. ఈ మార్పులు వల్ల రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల ప్రయోజనం లభించనుందని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ బాబు ఏ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వస్తువులపై జిఎస్టిని 18 నుంచి 5శాతానికి తగ్గించడం ద్వారా సామాన్య ప్రజలకు ధరల భారం తగ్గిందని పేర్కొన్నారు. వెన్న, నెయ్యి, పనీర్, సబ్బులు, షాంపూ, హెయిర్ ఆయిల్, ప్రాసెస్డ్ ఫుడ్, బిస్కెట్లు, కాఫీ వంటి వాటిపై పన్ను తగ్గిందని తెలిపారు. పాశ్చరైజ్డ్ పాలు, ప్యాకేజ్డ్ పనీర్, బ్రెడ్ వంటి వాటికి జిఎస్టి నుంచి పూర్తిగా మినహాయింపు లభించిందని వివరించారు. ద్విచక్ర వాహనాలు, చిన్నకార్లు, టివిలు, ఏసిలు, సిమెంట్ వంటి వాటిపై జిఎస్టిని 28 నుంచి 18శాతానికి తగ్గించడంతో మధ్య తరగతికి పెద్ద ఊరట లభించిందని పేర్కొన్నారు. స్వీట్లు, చాక్లెట్లు, ఐస్‌క్రీమ్స్‌పై పన్ను 5శాతానికి తగ్గిందని తెలిపారు. వ్యవసాయ రంగానికి ఉపయోగపడే ఎరువులు, పురుగుమందులు, ట్రాక్టర్లపై 12 నుంచి 5శాతానికి తగ్గించారని పేర్కొన్నారు. చేనేత, చేతివృత్తుల వారిని ప్రోత్సహించడానికి, వారి ఉత్పత్తులైన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, చేనేత వస్త్రాలపై జిఎస్టిని 5 శాతానికి తగ్గించారని తెలిపారు. సేవా రంగం, హోటల్ వసతులపై జిఎస్టి తగ్గించడం వల్ల హోటల్ ఛార్జీలు తగ్గుతాయని, తద్వారా పర్యాటక రంగానికి ప్రోత్సాహంగా ఉంటుందని వివరించారు. ఆరోగ్యకర, సుసంపన్న, సంతోషకరమైన సమాజాన్ని సాధించాలన్న రాష్ట్రప్రభుత్వ లక్ష్య సాధనకు జిఎస్టి-2 సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జిఎస్టి- 2కు సంబంధించి తెలుగులో విడుదల చేసిన జిఓల బుక్‌లెట్‌ను సిఎం చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో విడుదలచేశారు. అనంతరం సంబంధిత అధికారులతో రాష్ట్ర పన్నుల విధానంపై సమీక్ష నిర్వహించారు.

స్వదేశీ వస్తువుల్నే వాడండి : ప్రధాని మోడీ

- నేటి నుంచి 'జిఎస్‌టి బచత్ ఉత్సవ్'

5

మహాసభ సందర్భంగా జరిగిన ర్యాలీ

సిపిఐ 25వ జాతీయ మహాసభ ప్రారంభం

- చండీగడ్‌లో ఐదు రోజుల పాటు నిర్వహణ
- 900 మంది ప్రతినిధులు హాజరు

చండీగడ్ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 25వ జాతీయ మహాసభ ఆదివారం ప్రారంభమయింది. చండీగడ్‌లో కిసాన్ భవన్, సెక్టార్ 35లో ఐదు రోజుల పాటు ఈ మహాసభ జరుగుతుంది. ఈ మహాసభలో దేశం నలుమూల నుంచి దాదాపు 900 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఆదివారం మోహాలిలోని సబ్జి మండి గ్రౌండ్‌లో జరిగిన భారీ ర్యాలీతో ఈ మహాసభ ప్రారంభమయింది. ఈ ర్యాలీలో వేలాది మంది రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శి అమర్‌జీత్ కౌర్, పంజాబ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బంట్ సింగ్ బ్రార్, ట్రేడ్ యూనియన్ నాయకులు నిర్మల్ సింగ్ ఈ ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, విభజన విధానాలను

మిగతా 5లో

కొత్త దరఖాస్తులకు మాత్రమే..

హెచ్-1బి వీసా రుసుముపై అమెరికా వివరణ

వాషింగ్టన్ : హెచ్-1బి వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకునే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని అమెరికా తెలిపింది. భారీ ఫీజుపై నిరసనలు వెల్లువెత్తడంతో వైట్‌హౌస్ శుక్రవారం ఈ మేరకు వివరణ ఇచ్చింది.

ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బి వీసాకు దరఖాస్తు చేసుకునే వారికే మాత్రమే అమలు చేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని వెల్లడిం చింది. ఈ మేరకు వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఇదే విషయాన్ని అమెరికా సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యుఎస్‌సిఐఎస్) కూడా ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిబంధన సెప్టెంబర్ 21 కంటే ముందే దాఖలు చేసిన హెచ్1బి వీసా పిటిషన్‌లకు వర్తించదని వెల్లడించింది.

ఇప్పటికే ఆమోదం లభించిన పిటిషన్లు కూడా దీని పరిధిలోకి రావని తెలిపింది. ఇక ఇప్పటికే హెచ్1బి వీసా చెల్లుబాటులో ఉన్నవారు కూడా అమెరికాకు రాకపోకలు సాగించ వచ్చని తెలిపింది. ఈ మేరకు యుఎస్‌సిఐఎస్ డైరెక్టర్ జోసఫ్ ఎడ్‌లో ఒక మెమోలో వెల్లడించారు. ఈ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు తమ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. నిపుణులైన విదేశీయులకు అమెరికా ఇచ్చే హెచ్-1బి వీసాల రుసుమును ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష డాలర్లకు పెంచడం ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది.అమెరికా కాలమానం ప్రకారం 21వ తేదీ ప్రారంభమయ్యాక అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అంటే భారత కాలమానం ప్రకారం సుమారు ఉదయం 9.31 గంటలకు అమల్లోకి వచ్చింది.

భారత ఎంబసి హెల్ప్‌లైన్ ఏర్పాటు

అమెరికాలో భారత దౌత్య కార్యాలయం ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్‌ను ఏర్పాటు చేసింది. ఇందుకోసం 1-202-550-9931 నంబర్‌కు ఫోన్ లేదా వాట్సప్ చేయాలని సూచించింది. భారతీయులకు మాత్రమే అత్యవసర సాయం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపింది.

ట్రంప్ తీరు ఏకపక్షం

- ప్రతీకార చర్యలు సరికావు
- ప్రతిఘటించాల్సిన ప్రధాని ప్రసంగాలకే పరిమితం
- మోడీది పలాయనవాదం : సిపిఎం పొలిట్‌బ్యూరో
- అమెరికా అధ్యక్షుడి చర్యలకు తీవ్ర ఖండన

న్యూఢిల్లీ : అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును సిపిఎం పొలిట్‌బ్యూరో తప్పుబట్టింది. ట్రంప్ తీసుకున్న ఏకపక్ష, ప్రతీకార చర్యలను తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో ఆదివారం ఒక ప్రకటనను విడుదల చేసింది. విదేశీ నిపుణులకు అమెరికా ఇచ్చే హెచ్-1బీ వీసా దరఖాస్తు వార్షిక రుసుమును ట్రంప్ ఏకంగా రూ.88 లక్షలకు పెంచింది. ఇతర దేశాలను ఫణంగా పెట్టి తన సొంత వాణిజ్య ప్రయోజనాలను పెంచుకోవడానికి అమెరికా బలవంతపు వ్యూహాలను ఉపయోగిస్తుందనడానికి ఇది మరొక ఉదాహరణ అని పేర్కొన్నది. భారత్‌పై 50 శాతం సుంకాల విధింపు, ఇరాన్‌లో భారత్ ఆపరేట్ చేసే చాబహార్ పోర్ట్‌పై తిరిగి ఆంక్షలను విధించిన తర్వాత హెచ్-1బీ వీసా రుసుము పెంపు నిర్ణయం వచ్చింది. అయితే ఇదంతా ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు తిరిగి ప్రారంభమైన వెంటనే భారత్‌పై ఒత్తిడి తీసుకురావటానికి ఉద్దేశించిన చర్యగా పొలిట్‌బ్యూరో అభివర్ణించింది. ఈ చర్య బెదిరింపులతో సమానమనీ, అమెరికా అన్యాయమైన సుంకాల సంబంధిత డిమాండ్లకు భారత్ లొంగిపోయేలా చేయటానికి ఉద్దేశించినదని వివరించింది.

భారత ప్రధాని మోడీ.. ట్రంప్ నుంచి వచ్చే ఈ బలమైన వ్యూహాలను ప్రతిఘటించాల్సిందిపోయి స్వావలంబన అవసరమంటూ ఎలాంటి స్పష్టతా లేని ప్రసంగాలను ఎంచుకున్నారని అసంతృప్తిని వ్యక్తం చేసింది. మోడీది

మిగతా 5లో

ప్రయివేటు డిగ్రీ కళాశాలల బంద్‌కు ఎస్‌ఎఫ్‌ఐ మద్దతు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు చేపట్టే బంద్‌కు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్రకమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈ మేరకు ఆ సంఘం అధ్యక్ష కార్యదర్శులు కె రామ్మోహన్, కె ప్రసన్నకుమార్ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండేళ్లుగా ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. తమతోపాటు ఇతర విద్యార్థి సంఘాలు, కళాశాల యాజమాన్యాలు విన్నవిస్తున్నా ప్రభుత్వంలో స్పందన లేదన్నారు. దీంతో విద్యార్థులకు ఫీజులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చివరికి ఎస్‌వి యూనివర్సిటీలో సైతం డబ్బులు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెబుతున్నారని తెలిపారు. విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం ఫీజులు విడుదల చేసేందుకు శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. ఎన్నడులేని విధంగా యాజమాన్యాలే స్వయంగా బంద్‌కు పిలుపునివ్వడం కూటమి ప్రభుత్వం అసమర్థతకు అద్దం పడుతుందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికైనా స్పందించి, ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్‌డిటి సేవలపై కేంద్రంతో చర్చలు : లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్(ఆర్‌డిటి) సేవలను కొనసాగించేందుకు కేంద్రప్రభుత్వంతో మాట్లాడతామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఆర్‌డిటి నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ లోకేష్‌ను ఆదివారం కలిశారు.ఆర్‌డిటి సేవలకు కలిగిన అంతరాయం వంటి అంశాలను లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్య శాశ్వత పరిష్కారానికి అన్ని మార్గాలు చూస్తున్నామని, కేంద్రంతో ఇదివరకే సంప్రదించామని తెలిపారు. ఆర్‌డిటి సేవలు కొనసాగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. రాష్ట్రప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

16 లక్షల మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకూ సుమారు 16 లక్షల మంది మహిళలు, బాలబాలికలు, చిన్నారులకు పరీక్షలు నిర్వహించామని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహిస్తున్న 8,050 వైద్య శిబిరాల్లో 8 రకాల పరీక్షలను ఉచితంగా చేస్తున్నామని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్లు, ఇతర స్క్రీనింగ్ పరీక్షలను చేస్తున్నట్లు తెలిపారు. ముందస్తు పరీక్షలతో అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తించిన వారికి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

- రాష్ట్ర 11వ మహాసభ తీర్మానం

మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అంగన్‌వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర 11వ మహాసభ తీర్మానించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి బేబి రాణి అధ్యక్షతన రెండ్రోజులు పాటు జరిగిన మహాసభలో రాష్ట్రంలోని 27 జిల్లాలకు చెందిన నాయకులు ఈ మూడేళ్ల కాలంలో చేపట్టిన ఉద్యమాలు, అనుభవాలను పంచుకున్నారు. రాబోయే కాలంలో సంఘం చేపట్టవలసిన ఉద్యమ నిర్మాణం గురించి సుదీర్ఘ చర్చలు జరిపారు. మహాసభలో పలు తీర్మానాలను ఆమోదించారు. కనీస వేతనం రూ.26 వేలు అమలుకు ఇ చంద్రవతి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని జె రమాదేవి బలపరచగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అంగన్‌వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని ఎం రాజేశ్వరి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కె జాన్సీ బలపరచగా సభ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 164 అంగన్‌వాడీ సూపర్ వైజర్ల పోస్టులు భర్తీ చేయాలని ఎం దుర్గా దేవి ప్రవేశపెట్టిన తీర్మానం నాగమణి బలపరచగా సభ ఆమోదం తెలిపింది. అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నపూర్ణ తీర్మానాన్ని కె కృష్ణవేణి బలపరచగా సభ ఆమోదించింది. కాగా అంగన్‌వాడీల బలోపేతం కోసం ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి సంస్థాగతం చేయాలని, నూతన విద్యా విధానం రద్దు చేయాలని, ఐదు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్‌వాడీలకు పంపేలా చట్టం చేయాలని, అంగన్‌వాడీల పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని, యాప్‌లు తొలగించి పనిభారం తగ్గించాలని, రాష్ట్రంలో మిగిలిన 1810 మినీ అంగన్‌వాడీలను మెయిన్ సెంటర్లుగా మార్చి సిబ్బందిని నియమించాలని చంద్రావతి ప్రవేశపెట్టిన తీర్మానాలను బలపరచగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతం కావాలంటే ప్రభుత్వం నిధులు పెంచాలని, ఐసిడిఎస్ పరిరక్షణకు ఐక్య ఉద్యమం చేయాలని మహాసభ పిలుపునిచ్చింది.

మహాసభలకు పరిశీలకులుగా హాజరయిన ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎఆర్. సింధు మాట్లాడుతూ నాణ్యమైన పోషకాహారం, సమగ్రమైన అంగన్‌వాడీ కేంద్రాలు, పూర్తి స్థాయి వేతనాలు నినాదంతో అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో నెలకొన్న సంక్లిష్ట పరిస్థితుల్లో యువత ముందుకురావాలని పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల ఐక్యతను విచ్ఛిన్నం చేసే శక్తులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం చట్టసమ్మతం కాని ఎస్మాను ఎదిరించి 42 రోజులు పోరాడి, సమ్మెకాలానికి కూడా వేతనం సాధించుకున్న ఘనత అంగన్‌వాడీ సంఘానికి దక్కుతుందని పేర్కొన్నారు. ఎపి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ అంగన్‌వాడీలు అక్కల్లాంటి వారని, మధ్యాహ్న భోజన పథకం ఇతర స్కీమ్ వర్కర్ల సమస్యల పరిష్కారంలోనూ సహకారం అందించాలన్నారు. మహాసభలో వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి రఘురాం, ఆల్ రిటైర్డ్ పర్సన్స్ అండ్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి శేషయ్య సంఘీభావ సందేశం అందించారు. రాష్ట్రంలోని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ప్రతినిధులు పాల్గొన్నారు.

13 గంటల పనిదినాల పెంపుపై నిరసన ప్రదర్శన

విశాఖలో ర్యాలీ చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో పెట్టిన బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ జంక్షన్ నుంచి సింగ్ హోటల్ జంక్షన్ వరకు నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం సింగ్ హోటల్ జంక్షన్ వద్ద నిరసన తెలిపారు. ఈ నిరసననుద్దేశించి సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, సిఐటియు జిల్లా పూర్వ కార్యదర్శులు ఎ.అజశర్మ, ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తోన్న కార్పొరేట్ అనుకూల విధానాలను నూటికి నూరు శాతం సమర్థిస్తూ రాష్ట్రంలోని కార్మిక వర్గానికి తీవ్ర ద్రోహం చేస్తోందని విమర్శించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికులను బానిసలుగా చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అందులో భాగంగానే మన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో కార్మికులు రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేసే నిబంధనను మార్పు చేసి 13 గంటలు పనిచేయాలని బిల్లును ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ బిల్లు అమలైతే కార్మికులు తిరిగి బానిసల్లా మారే పరిస్థితికి నెట్టబడతారన్నారు. కార్పొరేట్, బడా పారిశ్రామికవేత్తల లాభాల కోసం 13 గంటలకు పెంచడం నేరమని పేర్కొన్నారు. దీనివల్ల కార్మికుల జీవన ప్రమాణం తగ్గిపోతోందని ఆందోళన వ్యక్తంచేశారు. 8 గంటల పని దినాన్ని 6 గంటలకు తగ్గించాలని అనేక చోట్ల పోరాటాలు జరుగుతున్నాయన్నారు. దీనికి భిన్నంగా 13 గంటలకు పెంచడం ఎవరి ప్రయోజనాల కోసమో చంద్రబాబు ప్రభుత్వం తెలియజేయాలని డిమాండ్ చేశారు. మహిళలు రాత్రి సమయంలో పనిచేయాలని ఈ బిల్లులో పొందుపరిచారని, మహిళల మీద రోజురోజుకూ దాడులు పెరుగుతున్న నేపథ్యంలో వారు ఏ రకంగా రాత్రి వేళల్లో పనిచేయగలుగుతారని ప్రశ్నించారు. తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సోమవారం విశాఖ పర్యటనకు వస్తున్న చంద్రబాబు ఈ బిల్లును ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.జగన్, పి.మణి, ఎం.సుబ్బారావు, పివిఎస్‌బి.శ్రీనివాసరాజు, కె.చంద్రశేఖర్, ఎస్.జ్యోతీశ్వరరావు, కెఎం.కుమార మంగళం, కార్మికులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు

- శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ, విజయవాడ అర్బన్

విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై సోమవారం నుంచి దసరా ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. ఈ సంబరాలకు 20 లక్షల మందికి పైగా యాత్రికులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. స్త్రీ శక్తి పథకంతో ఉచిత బస్సులు ఉండడంతో ఈసారి మహిళా యాత్రికులు భారీగా వచ్చే అవకాశం ఉంది. విఐపి, వివిఐపి యాత్రికులు వారికి కేటాయించిన సమయంలో మాత్రమే రావాలని, దసరాతో పాటు అసెంబ్లీ సమావేశాలు ఉండడంతో విఐపి యాత్రికుల తాకిడి అధికంగా ఉండే అవకాశం ఉండడంతో ప్రతి ఒక్కరికీ అధికారులు సూచనలు చేస్తున్నారు. ఈసారి తిథుల ప్రకారం 11 రోజుల పాటు దసరా ఉత్సవాలు జరగనున్నాయి. ప్రతి సంవత్సరం పది అవతారాల్లో దర్శనం ఇచ్చిన దుర్గమ్మ ఈ సంవత్సరం 11వ ప్రత్యేక అవతారం కాత్యాయనీ దేవిగా యాత్రికులకు దర్శనం ఇవ్వనున్నారు. యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు ఈసారి సామాన్య యాత్రికులకే పెద్దపీట వేస్తామంటున్నారు. విఐపి, వివిఐపి యాత్రికులకు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దర్శన సమయం కేటాయిస్తామని తెలిపారు. ఈ దసరా ఉత్సవాలకు రూ.500 టికెట్స్ రద్దు చేశారు. కేవలం రూ.300, రూ.100 టికెట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయని వివరించారు. యాత్రికులకు అన్నదానం, ప్రసాదం పంపిణీ కూడా నిత్యం జరుగుతాయని ఆలయ అధికారులు తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు, గర్భిణులకు సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశామన్నారు. క్యూ లైన్‌లో వాటర్ బాటిళ్లు, బిస్కెట్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయనున్నారు. 5 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్త్ నిర్వహించనున్నారు. 500 సిసి కెమెరాలు, 25 డ్రోన్లతో దసరా ఉత్సవాలను పర్యవేక్షించనున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు 12 చోట్ల పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు.

విజయవాడ ఉత్సవ్‌కు ఏర్పాట్లు పూర్తి

దసరా పండుగ సందడి మొదలవుతున్న వేళ విజయవాడ నగరం కళా వైభవంతో రూపుదిద్దుకుంటోంది. ఎంపి కేశినేని శివనాథ్ నేతృత్వంలో నిర్వహిస్తోన్న 'విజయవాడ ఉత్సవ్' అదనపు హంగులు జోడించింది. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2 వరకు 11 రోజుల పాటు నగర వాసులు, కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే యాత్రికులను అలరించనున్నాయి. ఈసారి తుమ్మలపల్లి కళాక్షేత్రం, పున్నమి ఘాట్, ఎక్స్‌పో గ్రౌండ్ (గొల్లపూడి), జివిఆర్ గవర్నమెంట్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ కాలేజ్ వేదికలను సిద్ధం చేశారు. ప్రతి వేదికకూ ఒక ప్రత్యేకత ఉంది. తుమ్మలపల్లి కళాక్షేత్రం సంప్రదాయ కళలకు వేదిక కానుండగా, పునమి ఘాట్ ప్రముఖ గాయకులు, నర్తకుల సందడి చేసే వేదికగా మారనుంది. ఎక్స్‌పో గ్రౌండ్ ఆధునిక వినోదానికి హబ్‌గా మారుతుండగా, జివిఆర్ కళాశాలలో విద్యార్థుల ప్రతిభ, ప్రదర్శనలకు వేదిక కానుంది.

గురజాడ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

- జన విజ్ఞాన వేదిక డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గురజాడ అప్పారావు జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహించాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన జన విజ్ఞాన వేదిక 18వ రాష్ట్ర మహాసభల సందర్భంగా చేసిన తీర్మానాలను తెలియజేశారు. విజయనగరంలో గురజాడ నివసించిన ఇంటిని పరిరక్షించి గురజాడ అప్పారావు స్మారక కేంద్రంగా మార్చాలని కోరారు. గురజాడ అప్పారావు పేరుతో విజయనగరంలో సాంస్కృతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన జయంతి సందర్భంగా డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మహాసభలో స్పష్టమైన తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో 3 జిల్లాలు, రాయలసీమలో 4 జిల్లాలు, ప్రకాశం జిల్లా వెనకబడి ఉన్నాయని లక్ష్మణరావు తెలిపారు. కొంత అభివృద్ధి చెందిన జిల్లాల్లోనూ అనేక ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని చెప్పారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర నుంచి నిధులు రాబట్టాలని, అసంపూర్తిగా ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయాలని మహాసభల్లో తీర్మానం చేశామన్నారు. ప్రస్తుతం ఆరోగ్య రంగంలో పెద్దఎత్తున ప్రైవేటీకరణ జరిగిందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వ యాజమాన్యంలో ఏర్పాటు చేయాల్సిన 10 వైద్య కళాశాలలను పిపిపి మోడ్‌లో ఏర్పాటు చేయడాన్ని జన విజ్ఞాన వేదిక తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. ఈ 10 వైద్య కళాశాలలను ప్రభుత్వమే పూర్తిగా నిర్మించి, నిర్వహించాలని కోరారు. ఇది కేవలం వైద్య కళాశాలలకు సంబంధించిన అంశమే కాదని, వీటికి అనుబంధంగా 300 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాల్సి ఉందని, ఆసుపత్రుల వల్ల వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కాబట్టి వైద్య కళాశాలల ఏర్పాటులో పిపిపి విధానానికి ప్రభుత్వ స్వస్తి పలకాలన్నారు. మహారాష్ట్ర తరహాలో మూఢ విశ్వాసాలను వ్యతిరేక చట్టం తీసుకురావాలని కోరారు. ఈ తీర్మానాలకు సంబంధించిన అంశాలను రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ.. మద్యం, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా తీర్మానం చేశామని చెప్పారు. రాష్ట్రంలో, దేశంలో మద్యం వినియోగం అధికంగా ఉందని తెలిపారు. దీన్ని వ్యతిరేకించడంతోపాటు పెద్దఎత్తున ప్రచారం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. చిన్న పిల్లలకు డ్రగ్స్ అందుబాటులోకి వచ్చిన పరిస్థితి నెలకొందన్నారు. వీటిని పూర్తిగా నివారించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలపై దాడుల సంఖ్య పెరిగిందన్నారు. మద్యం వినియోగానికి, మహిళలపై జరిగే దాడులకు సంబంధం ఉందని తెలిపారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధం విధించాలని, డ్రగ్స్ దొరకకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐఐటి రూర్కీ వంటి విశ్వవిద్యాలయంలో ఇటీవల ఒక హోమం నిర్వహించినట్లు తెలిపారు. అశాస్త్రీయమైన ఇటువంటి చర్యలను విశ్వవిద్యాలయంలో చేపట్టడం తగదని, వీటిని జెవివి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని చెప్పారు. రాజ్యాంగం శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజల్లో పెంపొందించాలని చెబుతుందన్నారు. సమాజంలో ప్రశ్నిస్తున్న వారిని అణగదొక్కేందుకు, భావ ప్రకటనా స్వేచ్ఛను హరించేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు. సమాజాన్ని పురోగమించే విధంగా జనవిజ్ఞాన వేదిక భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. విలేకర్ల సమావేశంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై సమరశీల పోరాటాలు

(మొదటిపేజీ తరువాయి)

కార్మిక వర్గం తలచుకుంటే ఏమైనా సాధించగలదని అన్నారు. విశాఖ ఉక్కు కార్మికుల ఆందోళన, అంగన్‌వాడీల సమ్మె దీనిని రుజువు చేసిందని వివరించారు. కార్మికుల ఐక్యపోరాటం వల్లే ఒక్క శాతం కూడా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయలేకపోయారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక సంస్కరణలను ఎదిరించేందుకు పోరాటాలు ఉధృతం చేయాలని కోరారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ మాట్లాడుతూ కనీస వేతనం సాధించే వరకు ఉద్యమం ఆగదన్నారు. బహిరంగ సభకు అధ్యక్షత వహించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.బేబి రాణి మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ తాను ముఖ్యమంత్రి సోదరిగా ప్రకటించుకుని అంగన్‌వాడీలను వేధిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ తదితరులు మాట్లాడారు. దీనికి ముందు నెల్లూరు బస్టాండ్, ప్రకాశం భవన్, చర్చి సెంటర్, పాత మార్కెట్, అద్దంకి బస్టాండ్, మీదుగా సభాస్థలి (కామ్రేడ్ నీలిమా మైత్రినగర్ వేదిక)కు ర్యాలీగా చేరుకున్నారు. బహిరంగ సభలో ప్రజానాట్యమండలి కార్యకర్తలు ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. విజయవంతంగా యూనియన్ రాష్ట్ర 11వ మహాసభ ముగిసింది.

నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా జి బేబీరాణి,కె సుబ్బరావమ్మ

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా జి బేబీరాణి, కె సుబ్బరావమ్మ తిరిగి ఎన్నికయ్యారు. గత రెండు రోజులుగా ఒంగోలులో జరిగిన సంఘం రాష్ట్ర మహాసభలో ఆదివారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కమిటీకి 89 మంది ఎన్నికయ్యారు. 33 మందిని ఆఫీస్ బేరర్లుగా ఎన్నుకున్నారు. రాష్ట్ర కోశాధికారిగా బి లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులుగా ఎస్ వాణిశ్రీ, ఎం ఉమామహేశ్వరి, ఎన్‌సిహెచ్ సుప్రజ (ఎన్‌టిఆర్ జిల్లా), పి భారతి (ఏలూరు), మల్లేశ్వరి (కృష్ణా జిల్లా), జి మల్లేశ్వరి (పల్నాడు), కె వెంకటమ్మ (కర్నూలు), కార్యదర్శులుగా ఎం నాగశేషు (అనకాపల్లి), ఇ చంద్రావతి (కాకినాడ), వి శ్రీదేవి (శ్రీసత్యసాయి జిల్లా), కల్యాణి (పశ్చిమగోదావరి,) ఎ రమాదేవి (కృష్ణా జిల్లా), వి భాగ్యలక్ష్మి (అల్లూరి సీతారామరాజు జిల్లా), కె కృష్ణవేణి, నూకరత్నం (డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ) పి రేఖ ఎలిజబెత్ (బాపట్ల), కె బేబీరాణి (తూర్పుగోదావరి), జె రమాదేవి (అనంతపురం), ఎవిఎస్ కుమారి (గుంటూరు), వై సుజాత (నెల్లూరు), బి నిర్మల (రంపచోడవరం), జ్యోతి (పార్వతీపురం మన్యం జిల్లా)తోపాటు అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, నంద్యాల, ప్రకాశం, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన వారు ఆఫీస్ బేరర్లుగా ఎన్నికయ్యారు.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది)
నమోదిత కార్యాలయం: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్నా సలై, చెన్నై, టిఎన్-600 002.

డిమాండ్ నోటీసు
(సర్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

ఈక్విటాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్(ఇహెచ్‌ఎఫ్‌ఎల్) / ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇఎఫ్‌ఎల్) / ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఇఎస్‌ఎఫ్‌బి) నుండి కింది రుణగ్రహీతలు రుణం పొందారని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.ఆ రుణగ్రహీతలు వాయిదాలు చెల్లించడంలో విఫలమయ్యారు మరియు వారి రుణ ఖాతాను ఆర్‌బిఐ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. సెక్యూర్డ్ స్థిరాస్తులు/సంబంధాలు, రుణం మరియు రుణగ్రహీతలు చెల్లించాల్సిన తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తాల వివరాలు క్రింద పేర్కొనబడ్డాయి. SARFAESI చట్టం, 2002 నిబంధనల ప్రకారం, కింద సంతకం చేసిన అధీకృత అధికారి అయిన సెక్యూర్డ్ క్రెడిటార్ కింది రుణగ్రహీతలపై చర్య తీసుకున్నారని మరియు ఆ ఆస్తితో వ్యవహరించకూడదని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ నోటీసు అందిన 60 (అరవై) రోజుల్లోపు వారి పేర్లపై సూచించబడిన బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైతే, కింద సంతకం చేసిన వ్యక్తి SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద ఉన్న ఏదైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ అధికారాలను వినియోగించుకుంటూ, ఆస్తి/ఆస్తులను స్వాధీనం చేసుకోబడిమరియు విక్రయించబడుతుంది.

క్ర.సం.-,శాఖ-విజయవాడ, ఎల్.నం.-700009436816
రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు: కృష్ణవేణి దేవునిపల్లి, కగ్గా శివశంకరరావు
డిమాండు ప్రకటన తేది : 21.07.2025 & బకాయి మొత్తం-737053

సెక్యూర్డ్ ఆస్తి వివరణ : (స్థిరాస్తి) : రెసిడెన్షియల్ ఇంటి బేరింగ్ డోర్ నం.3-141, విస్తీర్ణత 163.34 చ.గ.లు ఆర్.ఎస్.నం.419/5 లో, బుద్దావరం గ్రామం, గన్నవరం మండలం, గన్నవరం సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా-521101 లో ఈ క్రింది సరిహద్దులు కలిగి వుంది., ఉత్తరం వైపు: జనగం రంగమ్మ భూమి, దక్షిణం వైపు: దామర్ల శ్రీను ఇల్లు, తూర్పు వైపు: 6 అడుగుల వెడల్పు కంకరు రోడ్డు, పడమర వైపు: కాలువ.

క్ర.సం.-,శాఖ-నరసారావుపేట, ఎల్.నం.: SEIBNAR0437104
రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు: కంభంపాటి దేవసహాయం, కంభంపాటి కెజియారాణి,
డిమాండు ప్రకటన తేది-21.07.2025 & బకాయి మొత్తం:569759

సెక్యూర్డ్ ఆస్తి వివరణ : (స్థిరాస్తి): ఆ మొత్తం ఆర్‌సిసి ఇంటి బేరింగ్ డోర్ నం.2-215, విస్తీర్ణత 145 చ.గ.లు.గ్రామ డోర్ నం.83/1 లో, పాలుదేవర్లపాడు గ్రామం & గ్రామ పంచాయితీ, ముప్పల మండలం, సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, లో ఈ క్రింది సరిహద్దులు కలిగి వుంది., ఉత్తరం వైపు: బజారు, దక్షిణం వైపు: కంభంపాటి దానియేలు సైటు, తూర్పు వైపు: బజారు, పడమర వైపు: బొజ్జ దేవసహాయం సైటు.

తేది: 22.09.2025,
ప్రదేశం:గుంటూరు
అధీకృత అధికారి,
ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ IDFC FIRST Bank
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సిఫస్ట్‌బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) సిఐఎన్: L65110TN2014PLC097792
రిజిష్టర్డు ఆఫీసు:- కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) నుండి దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ రుణాలు పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు రుణాలకుగాను హామీగా వారి సదరు ఆస్తులు తాకట్టుపెట్టబడినవి. సదరు రుణ ఒప్పందాల నియమాలను పాటించుటలో వారు విఫలంచెందినందున, ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం వారి రుణాలు ఇరెగులర్‌గా మారినందున ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు వారిచే ఉన్న బకాయి మొత్తాలు దిగువ పట్టికలో మరింత వివరంగా జారీచేయబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాల పై తదుపరి వడ్డీ కూడా వర్తించబడుతుంది మరియు దానిని సదరు తేదీల నుండి వర్తించుతూ కాంట్రాక్చువల్ రేటు ప్రకారం చార్జ్‌చేయబడుతుంది.

క్ర సం.	రుణ ఖాతా నం.	రుణం విధానం	రుణగ్రహీతల మరియు సహ-రుణగ్రహీత పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) ప్రకటనల ప్రకారం బకాయి మొత్తాలు
1	71442771	ఇంటి రుణం	1. పొందుగాల విద్యాసాగర్, 2. పొందుగాల సంధ్యారాణి	08.08.2025	INR 5,53,836.66/-

ఆస్తి చిరునామా: గుంటూరు జిల్లా, పొన్నూరు సబ్-డిస్ట్రిక్ట్, టిసుందూరు మండలం, మోదుకూరు గ్రామపంచాయతి, మోదుకూరు గ్రామం, ఆం.ప్ర-522318, డోర్ నం.259/బి1ఎ, 8వ వార్డు, డోర్ నం.8-98 దగ్గర, 96చ.గ.లు లేదా 80.27చ.మీ.ల విస్తీర్ణంతో దానిలో 695చ.అ.ల ప్లింత్ ఏరియాగల ఆర్.సి.సి. ఇంటి నిర్మాణంతో ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** పంచాయతి బాజారు-32అ.లు, **పడమర:** మల్లంపాటి శివారెడ్డి సైటు-32అ.లు, **ఉత్తరం:** కంచర్ల భాస్కర రావు ఇల్లు-27అ.లు, **దక్షిణం:** పంచాయతి బాజారు-27అ.లు.

ఇందుమూలంగా మిమ్మలను కోరబడునది ఏమనగా, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు పై పట్టికలో వివరించినట్లుగా, కాంట్రాక్చువల్ రేటున దానిపై తదుపరి వడ్డీతో వారి సదరు తేదీ నుండి మరియు ఇతర ఖర్చులు మరియు చార్జీలతో మొ॥వాటితో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా పేర్కొనబడినది, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు బకాయి వున్న మొత్తాల రియలైజేషన్‌కు ఇందు పై పేర్కొనబడిన తాకట్టుపెట్టిన ఆస్తులపై షార్ఫసీ యాక్ట్, యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద చర్యలను తీసుకొనుట ప్రారంభించారు. తదుపరి మీరు అమ్మకం/లీజు లేదా ఇతర విధానాల ద్వారా కాని సదరు సెక్యూర్డ్ అసెట్స్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద నిషేదింపబడినారు.

తేది: 22.09.2025
ప్రదేశం: గుంటూరు, ఆం.ప్ర.
సం/- అధీకృత అధికారి,
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు

ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఈక్విటస్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరుగలది)
రిజిస్టర్డు ఆఫీసు: నెం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నా శాలై, చెన్నై, టిఎన్-600 002.
ఫోన్: 044- 42995000, 044-42995050

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం-4-ఏ (నియమం రూల్ 8(6) చూడండి)- స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన.

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదవగల సెక్యూరిటైజేషన్ మరియు ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 కింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, దిగువ రుణగ్రహీతల నుండి ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డు క్రెడిగటిర్ వారు దిగువ పేర్కొన్న బకాయి మొత్తాలను రికవరీ చేయుట కొరకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతుంది. రుణగ్రహీతల వివరాలు (తనఖాదారులు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తుల బకాయిలు రిజర్వ్ ధర/ఇ-వేలం తేదీ & సమయం మరియు బిడ్ పెంపు మొత్తం క్రింద పేర్కొనబడ్డాయి.

రుణగ్రహీత/ల & హామీదారు/ల పేరు & చిరునామా,	స్థిరాస్తుల వివరణ తెలిసిన భారాలతో, ఏవైనా ఉంటే	రిజర్వ్ ధర, ఈఎండి ధర & బిడ్ పెంపుదల ధర	ఇ-వేలం తేదీ & సమయం	రుణం / మొత్తం బకాయిలు
1) శ్రీ వీరంకి శివనాగేశ్వర రావు, తండ్రి వి.అంబులయ్య, 2) శ్రీమతి వీరంకి భవాని, భర్త శివనాగేశ్వర రావు, (ఇరువురి నివాసం: డోర్ నెం.3-139, పోరంకి, పావిచెట్టు దగ్గర, విజయవాడ, కృష్ణ-521137, ఆంధ్రప్రదేశ్. ఇక్కడ కూడా: డోర్ నెం.7-851/1, జిఎఫ్-1, సాయి ఎన్‌క్లేవ్, కామినేని హాస్పిటల్ ఎదురుగా, సాయిబాబా ఆలయం పక్కన, విజయవాడ-520007, ఆంధ్ర ప్రదేశ్.	ఆర్ఎస్ నెం.107/2, ప్లాట్ నెం.133, సమీపడోర్ నెం.1-51, సాయి ఎన్‌క్లేవ్, కానూరుగ్రామం మరియు పంచాయతీ, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర పరిధిలోని 200 చ.గ.లకుగాను 30.0 చగల విడదీయలేని భాగంతో 805.0చ.అ.ల నిర్మితమైన ఏరియా మరియు 100 చ.అ.ల ఉమ్మడి ఏరియా, 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా విస్తీర్ణంతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.జిఎఫ్-1 కలిగిన ఆస్తి మొత్తం భాగం. కొలతలు: విస్తీర్ణం: 30.0 చదరపు గజాలు లేదా 25.08 చదరపు మీటర్లు. చదరపు అడుగులు : 805.0 తో సబ్-రిజిస్ట్రేషన్ పటమట మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కృష్ణా పరిధిలో ఉంది.	Rs.22,00,000 Rs.2,20,000 Rs.10,000	08-10-2025 From 11.00 AM to 12.30 PM	రుణ ఖాతా నెం: EMFVJAWD0062326 / ELPVJAWD0062327 / ELPVJAWD0064691 క్లెయిమ్ మొత్తం: 18-10-2024 నాటికి రూ.23,43,348/- 19-10-2024 నుండి తదుపరి వడ్డీతో నెలవారీ వాయిదాలు, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైనవి (12-09-2025 నాటికి మొత్తం బకాయిలు రూ.33,13,352/-)

కొనుగోలు మరియు అమ్మకాలపై వివరాలు మరియు సందేహాల కోసం సంప్రదించండి. మాబుసాబ్ 8861292573, శ్రీ.ఆనంద ప్రసాద్ :9940009476, జిదుగు గోపి-7981477118

ఆసక్తిగల కొనుగోలుదారు/ బిడ్డరుదారు 'ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్'' ఖాతానెం: 200000807725 & ఐఎఫ్ఎస్‌సి కోడ్: ESFB0001001, భాగ్యం గల్లేరియా, న్యూ నెం.18, బజుల్లా రోడ్, టి.నగర్, చెన్నై-600017 వారిపేరున 07-10-2025న లేదా ముందుగా ఏదేని జాతీయ లేదా షెడ్యూలు బ్యాంకు పై తీసిన ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/డిడి రూపేనా ధరావత్తు డిపాజిట్ (ఇఎండి) మొత్తాలను దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నది. ఇ-వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి: www.equitasbank.com & https://www.ban keauction s.com లో ఇవ్వబడిన లింకును పరిశీలించండి.

తేది: 22-09-2025, ప్రదేశం: క్రిష్ణా
అధీకృత అధికారి, ఈక్విటస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

ఇ-వేలం అమ్మకపు ప్రకటన

ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
CIN: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలినా, ముంబయి-400098

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 8(6) & 9(1) తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిర సెక్యూర్డ్ అసెట్స్ అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (ఇకమీదట "ఇహెచ్‌ఎఫ్ఎల్/అసైనర్"గా పేర్కొనబడును) యొక్క ఫైనాన్సియల్ వసతులను దిగువ కాలమ్‌లో మరింత స్పష్టంగా పేర్కొన్న యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్న ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు కేటాయించింది. సదరు అసైన్‌మెంట్‌ను అనుసరించి, అసైనర్ యొక్క షూస్‌లోకి ఇఏఆర్‌సి ప్రవేశించింది మరియు సెక్యూర్డు క్రెడిటార్‌గా దీని అన్ని హక్కులను ఇఏఆర్‌సి వినియోగిస్తుంది. ఇఏఆర్‌సి, సెక్యూర్డు క్రెడిటార్‌గా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తూ SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు అందులోని రూల్స్‌ను అనుసరించి దిగువ పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్‌ను స్వాధీనంలోకి తీసుకున్నారు. ఇందుమూలంగా **30 రోజుల** నోటీసును సర్వజనులకు మరియు రుణగ్రహీత మరియు హామీదారులకు ప్రత్యేకంగా ఇవ్వబడునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ వారి పేరున దిగువ వివరించిన స్థిరా సెక్యూర్డ్ అసెట్స్ తాకట్టుపెట్టినవాటిని ఏదైతే సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి (ఏఓ) ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడినది, దానిని **"ఎక్కడ ఉన్నది మరియు అది అక్కడ అలాగే ప్రాతిపదికన"** రుణగ్రహీత మరియు హామీదారుల నుండి ఇఎఆర్‌సిచే స్వీకరించబడిన ఏదేని నగదును తీసివేసి దానిపై తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు/ఖర్చులతోపాటు ఇఏఆర్‌సికి బాకీయున్న ఇందు దిగువ పేర్కొన్న బకాయిల రికవరీ కొరకు విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియుధరావత్తు ప్రతి ఆస్తి కొరకు దిగువ పేర్కొనబడినవి.

వేలం కొరకు పెట్టబడిన సెక్యూర్డు అసెట్ వివరాలు:

క్ర సం	రుణ ఖాతా నెం & రుణగ్రహీత / సహ-రుణగ్రహీత పేరు	ట్రస్టు పేరు	16.09.2025 నాటికి పూర్తి బకాయి మొత్తాలు రూ.లలో	రిజర్వు ధర (రూ.లలో)	ధరావత్తు (ఇఎండి) (రూ.లలో)	వేలం తేది & సమయం	స్వాధీనతా విధానం
2.	VJW12030100175 1) శ్రీమతి సుజాత దంతాల (రుణగ్రహీత) 2) శ్రీ శివాజీ దంతాల (సహ-రుణగ్రహీత)	ఇఏఆర్‌సి ట్రస్టు ఎస్‌సి 493	Rs. 19,73,335.38	Rs. 7,82,000	Rs. 78,200	29-10-2025 At 12:00 PM	భౌతికంగా
ఆస్తి యొక్క వివరణ: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రేషన్ ఇలాఖా, ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి గ్రామ పంచాయతీ ప్రాంతం, కొండపల్లి గ్రామం, ఆర్ఎస్ నెం.389/1ఎ, డోర్ నెం.12-140 మరియు ఆర్‌సిసి డాబాతో కూడిన ఇల్లు మరియు సరిహద్దులు: తూర్పు: పొలిసెట్టి వీరాంజనేయులు ఆస్తి-17 అ.లు, ఉత్తరం: రోడ్డు మరియు కొమ్మనబోయిన సామ్రాజ్యం ఆస్తి- 24 అ.లు, పడమర: రాయి సాంబశివరావు ఆస్తి -17 అ.లు, దక్షిణం: ఆలూరి చిన వెంకటేశ్వరరావు ఆస్తి -23 అ.లు							
3.	PR00402847 1) శ్రీ గజ్జరపు లక్ష్మీనారాయణ ("రుణగ్రహీత") 2) శ్రీమతి గజ్జరపు నాగ దేవి ("సహ-రుణగ్రహీత")	ఇఏఆర్‌సి ట్రస్టు ఎస్‌సి 424	Rs. 38,57,345.35	Rs. 17,75,000/-	Rs. 1,77,500	29-10-2025 at 11:00 AM	భౌతికంగా
ఆస్తి యొక్క వివరణ: అమెరికన్ హాస్పిటల్, అజిత్ సింగ్ నగర్, విజయవాడ గ్రామ భాగం, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతం, విజయవాడ జిల్లా రిజిస్ట్రీ, కృష్ణ జిల్లా పరిధిలోని ఆర్ఎస్ నెం.24/10లోని ఈస్‌మెంట్ అన్ని హక్కులతో డి.నెం.43-106/1-52 నివాస సైట్ యొక్క 700 చ.గ.లకుగాను 22 చ.గ.లు లేదా 18.39 చ.మీ.ల విడదీయలేని మరియు పేర్కొనబడని ఉమ్మడి హక్కు కలిగియున్న ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులుగా: ఉత్తరం: సమంతపూడి చిట్టెమ్మ ఆస్తి, దక్షిణం: డి. హనుమంతరావు మరియు ఇతరుల ఆస్తి, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు. సాయి రెసిడెన్సీలోని 700చ.అ.ల ప్లింత్ ఏరియా, 30 చ.అ.ల ఉమ్మడి ఏరియా, 30చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియాతో మొదటి అంతస్తులో నిర్మించిన పూర్తిగా ఫినిష్డ్ ఫ్లాట్ నెం.203 మొత్తం, అన్ని హక్కులతో కూడినది మరియు దానికి అనుసంధానించబడిన నిర్మాణం. సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.202, తూర్పు: ఉమ్మడి కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై.							

వేలం ప్రక్రియకు సంబంధించి ముఖ్యమైన సమాచారం:

1	ముంబయి వద్ద చెల్లుబాటగునట్లు "ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్-ఈఎండి ఖాతా" పేరున అన్ని డిమాండ్ డ్రాఫ్టులు (డిడి) తీయవలెను.	
2	ధరావత్తు చెల్లింపులు ఆర్టీజిఎస్ ద్వారా వీరికి చెల్లించాలి: ఖాతా నెం.పేరు. ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్-ఈఎండి ఖాతా" ఖాతా నెంబరు: 000405158602; బ్యాంక్ పేరు: ఐసిఐసిఐ బ్యాంక్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: IFSC ICIC0000004	
3	ధరావత్తు సమర్పించుటకు చివరి తేది:	వేలం తేదికి 1 రోజు ముందు అందవలెను
4	బిడ్లు దాఖలుచేయు ప్రదేశం:	1వ అంతస్తు, ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, ముంబయి-400098
5	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
6	సంప్రదించు వివరాలు	టోల్ ఫ్రీ నెంబరు: 18002666540- https://auction.edelweissarc.in
7	ఆస్తి తనఖీచేయు తేది& సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకపు వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి ఇఏఆర్‌సి వెబ్‌సైట్ అనగా, **https://auction.edelweissarc.in** లో ఇవ్వబడిన లింకును చూడండి.

ప్రదేశం: ముంబయి
తేది: 22-09-2025
సం/- అధీకృత అధికారి
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Asset Reconstruction

ప్రకాశం బ్యారేజీ వద్ద పెరుగుతున్న 'వరద'

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృష్ణానది వరద ప్రవాహం ప్రకాశం బ్యారేజీ వద్ద పెరుగుతోందని, దాదాపు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు చేరనుందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆదివారం రాత్రి 7గంటలకు ప్రకాశం జిల్లా సింగరాయకొండలో 69.5 మిల్లీమీటర్లు, చిత్తూరు జిల్లా యడమర్రిలో 61 మిల్లీ మీటర్లు, బాపట్ల జిల్లా మూల్పూరులో 60.5మిల్లీ మీటర్లు, గుంటూరు జిల్లా తెనాలిలో 58.2 మిల్లీ మీటర్లు, మన్యం జిల్లా గంగన్నదొరవలసలో 57 మిల్లీమీటర్లు, నెల్లూరు జిల్లా కరేడులో 55 మిల్లీమీటర్లు, ప్రకాశం జిల్లా దర్శి, పల్నాడు జిల్లా బెల్లంకొండ, విజయనగరం జిల్లా గార్భంలో 54 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైందని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.

'హైడ్రో' ఒప్పందాలను రద్దు చేయాల్సిందే

- అసెంబ్లీలో చంద్రబాబు ప్రకటన చేయాలి
- అడవులను అమ్మొద్దు, ఆదివాసీలను జల సమాధి చేయొద్దు
- రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ ఒప్పందాలను రద్దు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చేయాలని, అదాని, నవయుగ ప్రైవేట్ సంస్థలకు ఏజెన్సీలోని అడవులను అమ్మొద్దు, ఆదివాసీలను జల సమాధి చేయవద్దని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి ఎ అశోక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడారు. హైడ్రో పవర్ ప్రాజెక్టుల వల్ల అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం, మన్యం పార్వతీపురం జిల్లాల్లోని 20 పంచాయతీలు 250 గ్రామాల్లోని ఆదివాసులు అన్యాయమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 అటవీహక్కుల, పీసా చట్టం ప్రకారం బడా సంస్థలు 5వ షెడ్యూల్ ప్రాంత భూములు, అడవులు పొందడం నిషేధమని 1997లో సమత వర్సెస్ బిర్లా కేసులో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. గ్రామ సభల ఆమోదం లేకుండా ఎటువంటి ప్రాజెక్టులూ నిర్మించరాదని పేర్కొందని వివరించారు. కానీ, ఆయా భూములను ప్రైవేటు కంపెనీలకు అప్పగించేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం.. అటవీ, పర్యావరణ చట్టాన్ని సవరణ చేసిందని, 250 ఎకరాల వరకు అడవులు అప్పగించడానికి ఈ చట్టం తెచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాడేరు ఏజెన్సీలో అపారమైన సహజ వనరులను అదాని, నవయుగ కంపెనీలకు కట్టబెట్టి హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలకు పనులు ముమ్మరం చేసిందని విమర్శించారు.

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మించిన తర్వాత చుట్టుపక్కల చిన్న చిన్న కాలువలు, గెడ్డలు, గోస్తని, శారద, రైవాడ రిజర్వాయర్ నీటి వినియోగానికి ఆ సంస్థలకు ప్రభుత్వం జిఒ 51తో పూర్తి అధికారం కల్పించిందన్నారు. దీనివల్ల ఆదివాసీ ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడి తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివాసుల ఆమోదం లేకుండా భూములు, ఇళ్లు, అడవులపై, దొంగచాటున డ్రోన్ సర్వేలు, సర్వే రాళ్లు పాతుతున్న నవయుగ, అదాని కంపెనీ ఏజెంట్లపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె సత్యనారాయణ, కెవిపిఎస్ నాయకులు అప్పారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె నర్సింగరావు, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె లక్ష్మణ్, విశాఖ జిల్లా కార్యదర్శి రమణమూర్తి, ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కె అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శేషయ్య సంస్మరణ సభలో మాట్లాడుతున్న ఎంఎ.గఫూర్

ఆదర్శ కమ్యూనిస్టు జెఎన్ శేషయ్య

- ఆయన ఆశయాల కొనసాగింపు నిజమైన నివాళి
- సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఎ గఫూర్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్ : ఆదర్శవంతమైన కమ్యూనిస్టు జెఎన్.శేషయ్య అని సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు ఎంఎ.గఫూర్ అన్నారు. ఈ నెల 8న రాత్రి మృతి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు జెఎన్.శేషయ్య సంస్మరణ సభ ఆదివారం కర్నూలు కార్మిక కర్షక భవన్‌లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. జెఎన్.శేషయ్య చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ జెఎన్. శేషయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. మొదట సాగర్ గార్మెంట్స్ టైలర్‌గా పని చేశారని, ఆ తర్వాత టైలర్ల సంఘానికి, గార్మెంట్స్, కల్లూరు ఎస్టేట్ ప్రజలతో సంబంధాలు పెట్టుకుని పార్టీ, ప్రజాసంఘాల పెరుగుదలలో ముఖ్య పాత్ర వహించారని పేర్కొన్నారు. కోడుమూరు, ఎమ్మిగనూరు, వెలుగోడు లాంటి ప్రాంతాల్లో వృత్తిదారుల సంఘాల బాధ్యతలను నిర్వర్తించారని వివరించారు. కల్లూరు గ్రామపంచాయతీ ఉపసర్పంచిగా పనిచేశారని, కల్లూరులోని 26 కాలనీల్లో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి పన్నుల పెంపునకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించి తగ్గించే వరకూ పోరాడారని గుర్తు చేసుకున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రాజు మాట్లాడుతూ 2009లో వరదల సందర్భంగా నాగలదిన్నె గ్రామంలో సర్వం కోల్పోయిన చేనేత కార్మికులను, ప్రజలను బుట్టా ఫౌండేషన్ ద్వారా ఆదుకునేలా కృషి చేశారన్నారు. సిపిఎం సీనియర్ నాయకుడు ధనుంజయ, ఎపి రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుశేఖర్, మెడికల్ రెప్ అసోసియేషన్ నాయకులు ప్రసాద్ శర్మ, టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య సాహితీ స్రవంతి నాయకులు జంధ్యాల రఘుబాబు, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ కె.బడే సాహెబ్, మెడికల్ రెప్ కోటేశ్వరరావు మాట్లాడారు.

శ్రీశైలానికి పోటెత్తుతున్న వరద

- 10 గేట్ల ద్వారా నీటి విడుదల

శ్రీశైలం డ్యాం10 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

కృష్ణా పరివాహక ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్రాలలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులతోపాటు తెలంగాణ పరిధిలోని జూరాల ప్రాజెక్టు నుండి శ్రీశైలం జలాశయానికి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో శ్రీశైలం జలాశయం పది గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువకు 2,75,700 క్యూసెక్కుల నీటిని ఇరిగేషన్ అధికారులు విడుదల చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం ఆరు గంటల సమయానికి ఎగువ జూరాల నుండి 2,32,294 క్యూసెక్కులు, సుంకేసుల ద్వారా 4479, క్యూసెక్కులు, హంద్రీ నుండి 250 క్యూసెక్కులతో మొత్తం జలాశయానికి 2,37,023 క్యూసెక్కుల నీరు చేరుతోంది. నీటి నిలువ సామర్థ్యం 215.80 టిఎంసిలకుగాను ప్రస్తుతం 209.5948 టిఎంసిలుగా నమోదైంది. జలాశయం నీటిమట్టం 885 అడుగులకుగాను ప్రస్తుతం 883.90 అడుగులకు చేరి గరిష్ట స్థాయిలో ఉంది. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పోతిరెడ్డిపాడుకు 5,000 క్యూసెక్కులు, హంద్రీ నీవా సుజల స్రవంతికి 2,420 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1,792 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గడచిన 24 గంటల్లో తెలంగాణ పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్ కేంద్రంలో 39,418 క్యూసెక్కుల నీటితో 16.925 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను, కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 28,426 క్యూసెక్కుల నీటితో 14.325 మిలియన్ యూనిట్ల విద్యుత్‌తో 65,626 క్యూసెక్కులతోపాటు 10 గేట్ల ద్వారా 2,75,700 క్యూసెక్కులు కలిపి మొత్తం దిగువ సాగర్‌కు 3,41,326 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం : సిపిఎం

ప్రజాశక్తి-నందిగామ (ఎన్‌టిఆర్ జిల్లా)

రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా రాబోయే రోజుల్లో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు తెలిపారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు సందర్భంగా నందిగామ బాబు జగ్జీవన్ రామ్ భవనంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల ఈ సమావేశంలో బాబురావు మాట్లాడారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేను నెలలైనా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమని తెలిపారు. గతంలో ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న విజయవాడ సిద్దార్థ మెడికల్ కాలేజ్‌ను ఆనాడు మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు జాతీయకరణ చేసిన చరిత్ర టిడిపికి ఉందని, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కాలేజ్‌లను ప్రైవేటీకరణ చేయడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో డయేరియా, వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నా.. వాటి నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఎ కొండూరు మండలంలో పెరుగుతున్న కిడ్నీ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెండు నుండి మూడు సెంట్లు చొప్పున పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని టిటిడి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ఇంతవరకు అమలు చేయడంలేదన్నారు. విజయవాడ మహోత్సవాలకు ప్రజాప్రతినిధులు ఎంత ఉత్సాహంగా ఉన్నారో.. ప్రజాసమస్యల పరిష్కారంలోనూ అంతే ఉత్సాహంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి రైల్వే లైనుకు భూ సేకరణ

- డిఆర్ఎం సుదేష్ట సేన్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతిలో నూతన రైల్వే లైను కోసం ఖమ్మం జిల్లా ఎర్రుబాలెం నుంచి నంబూరు వరకు 56.53 కిలోమీటర్ల ట్రాక్ నిర్మాణానికి భూ సేకరణ జరుగుతోందని గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ సుదేష్ట సేన్ ఆదివారం మీడియాకు తెలిపారు. భూ సేకరణ పూర్తయిన తరువాత పనులు ప్రారంభం అవుతాయన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 3.809 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేయడం ద్వారా గుంటూరు రైల్వే డివిజన్‌కు రూ.712 కోట్ల ఆదాయం వచ్చిందని, గత ఏడాది కంటే 6.1 శాతం పెరుగుదల నమోదయిందని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి జులై వరకు సరుకు రవాణా 1.186 మిలియన్ టన్నులు (గత ఏడాది కంటే 9.81 శాతం అధికం) చేయగా రూ.87.13 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. డివిజన్ పరిధిలో ప్రతి రోజూ 99 రైళ్లను నడుపుతున్నామని 49 వేల మంది ప్రయాణికులు డివిజన్ పరిధిలో ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైను 309 కిలోమీటర్ల ట్రాక్, రైల్వే స్టేషన్లు నిర్మించాల్సి ఉండగా 90 కిలో మీటర్ల మేరకు ట్రాక్ నిర్మాణం పూర్తయిందన్నారు. డివిజన్ పరిధిలో వివిధ మార్గాల్లో చేపట్టిన డబ్లింగ్, విస్తరణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

SSC (CGL) Quantitative Aptitude

- గుంటూరి శ్యామ్, ఛైర్మన్,
శ్యామ్ ఇనిస్టిట్యూట్, కాకినాడ
సెల్ : 9848136254,
9848256254

1. A sheet of paper is folded along the dotted line successively along the directions shown and is then punched in the last. How would this paper look when unfolded?



(1) (2) (3) (4)

2. Four letter-clusters have been given, out of which three are alike in some manner and one is different. Select the lettercluster that is different.



Note: The odd one out is not based on the number of consonants/vowels or their position in the letter cluster

(1) ORTU (2) XZCH (3) MORW (4) PRUZ

3. In a certain code language, 'D' is coded as '16', 'B' is coded as '4' and 'T' is coded as '400'. How will 'H' be coded in the same language?
(1) 8 (2) 64 (3) 25 (4) 36

4. In a certain code language,
'A + B' means 'A is the mother of B';
'A - B' means 'A is the brother of B';
'A × B' means 'A is the wife of B' and
'A ÷ B' means 'A is the father of B'.
Based on the above, how is I related to H if 'B + R × I - T ÷ H'?
(1) Father's father (2) Father's sister
(3) Brother (4) Father's brother

5. Each of the letters in the word 'DARKEN' is arranged in the English alphabetical order. How many letters are there in the English alphabetical series between the letter which is second from the left end and the one which is third from the right end in the new letter-cluster thus formed?
(1) Six (2) Eight (3) Five (4) Seven

6. Select the number from among the given options that can replace the question mark (?) in the following series.
176,167,156,147,136, ?
(1) 127 (2) 119 (3) 126 (4) 124

7. Select the set in which the numbers are related in the same way as are the numbers of the following sets.
(**NOTE :** Operations should be performed on the whole numbers, without breaking down the numbers into its constituent digits. E.g. 13 – Operations on 13 such as adding /deleting /multiplying etc., to 13 can be performed. Breaking down 13 into 1 and 3 and then performing mathematical operations on 1 and 3 is not allowed.)
(16, 7, 112) (8, 12, 96) (1) (12, 5, 65)
(2) (14, 9, 128)
(3) (13, 7, 96) (4) (15, 8, 120)

8. Select the combination of letters that when sequentially placed in the blanks of the given series will complete the series.
ABC_FG_JK_MOPQ_TUV_Y
(1) EHLRW (2) DHLSX
(3) DHLRW (4) EHLRX

9. How many triangles are there in the figure given below?



(1) 12 (2) 8 (3) 14
(4) 10

10. In a certain code language, 'FUTURE' is written as 'IXWXUH' and 'ISLAND' is written as 'LVODQG'. How will 'JERSEY' be written in that language?
(1) KGTVGA (2) KHTUHA
(3) MHTVGB (4) MHUVHB

11. Which of the four options will replace the question mark (?) in the following series?
FX32, EV38, DT44, CR50, ?
(1) BP56 (2) CR54 (3) CQ55 (4) DP55

12. Select the option figure in which the given figure (X) is embedded (rotation is NOT allowed).



(1) (2) (3) (4)

13. In a certain code language, 'bright colour rainbow' is coded as 'mq bj st' and 'sunny bright day' is coded as 'nv bj fm'. How is 'bright' coded in that language?
(1) bj (2) nv (3) st (4) mq

14. Identify the figure given in the options which when put in place of the question mark (?) will logically complete the series?



(1) (2) (3) (4)

15. The second number in the given number pairs is obtained by performing certain mathematical operation(s) on the first number. The same operation(s) are followed in all the number pairs except one. Find that odd number pair. (NOTE :Operations should be performed on the whole numbers, without breaking down the numbers into its constituent digits. E.g.13 – Operations on 13 such as adding /deleting /multiplying etc., to 13 can be performed. Breaking down 13 into 1 and 3 and then performing mathematical operations on 1 and 3 is not allowed.)
(1) 34 : 44 (2) 23 : 25 (3) 13 : 15 (4) 35 : 37

16. Six numbers 5, 3, 6, 7, 9 and 2 are written on different faces of a dice. Two positions of this dice are shown in the figure below. Find the number on the face opposite to the one having 5.



(1) 9 (2) 6
(3) 3 (4) 2

17. Which of the following terms will replace the question mark (?) in the given series?

QGMW, VCPU, AYSS, ? , KQYO
(1) FUVQ (2) FUXO (3) FVQO (4) FTUO

18. Two sets of numbers are given below. In each set of numbers, certain mathematical operation(s) on the first number result(s) in the second number. Similarly, certain mathematical operation(s) on the second number result(s) in the third number and so on. Which of the given options follows the same set of operations as in the given sets?
(**NOTE:** Operations should be performed on the whole numbers, without breaking down the numbers into their constituent digits. E.g. 13 – Operations on 13 such as adding/subtracting/multiplying to 13 can be performed. Breaking down 13 into 1 and 3 and then performing mathematical operations on 1 and 3 is not allowed.)
48 – 50 – 46 – 52; 37 – 39 – 35 – 41
(1) 21 – 23 – 29 – 27 (2) 19 – 17 – 21 – 25
(3) 26 – 28 – 24 – 30 (4) 15 – 13 – 9 – 19

19. Which figure should replace the question mark (?) if the following series were to be continued?



(1) (2)
(3) (4)

20. 'Conceal' is related to 'Disclose' in the same way as 'Identical' is related to '________'.



(The words must be considered as meaningful English words and must not be related to each other based on the number of letters/number of consonants/vowels in the word.)
(1) Analogous (2) Homogeneous
(3) Similar (4) Distinct

21. What will come in the place of '?' in the following equation, if '÷' and '–' are interchanged and '×' and '+' are interchanged?
7 + 4 ÷18 – 3 × 2 = ?
(1) 16 (2) 20 (3) 18 (4) 24

22. Select the set in which the numbers are related in the same way as are the numbers of the following set.
3 — 20 — 5   4 — 17 — 3
NOTE: Operations should be performed on the whole numbers, without breaking down the numbers into its constituent digits. E.g. 13 – Operations on 13 such as adding/subtracting/multiplying etc. to 13 can be performed. Breaking down 13 into 1 and 3 and then performing mathematical operations on 1 and 3 is not allowed)
(1) 8 — 36 — 11 (2) 9 — 77 — 8
(3) 11 — 28 — 5 (4) 5 — 28 — 9

23. Select the number that will come in the place of the question mark(?), if '+' and ' – ' are interchanged and '×' and '÷' are interchanged
11 ÷ 8 – 78 × 6 + 37 = ?
(1) 64 (2) 58 (3) 62 (4) 71

24. Read the given statements and conclusions carefully. You have to take the given statements to be true even if they seem to be at variance from commonly known facts. You have to decide which conclusion(s) logically follow(s) from the given statements.

Statements:
All Grapes are Berries.
Some Berries are Juices.
All Juices are Sodas.

Conclusions:
(I) Some Berries are Grapes.
(II) Some Sodas are Berries.
(1) Only conclusion (II) follows
(2) Both the conclusions (I) and (II) follow
(3) Only conclusion (I) follows
(4) Both the conclusions (I) and (II) do not follow

25. Find the wrong number the following series.
121, 169, 225, 289, 361, 529, ?
(1) 121 (2) 169 (3) 529 (4) 225

Section-IV

SSC (CGL) Mock Test-35 (English comprehension)

26. A four-digits number is divisible by 4 and a < b. How many such numbers are there?
(1) 8 (2) 6 (3) 12 (4) 10

27. In DABC, DE || BC and . If DE = 12cm, find the length BC.
(1) 48 cm (2) 12 cm (3) 27 cm (4) 30 cm

28. If x2 - 8x - 1 = 0, what is the value of ?
(1) 62 (2) 64 (3) 68 (4) 66

29. If , (x > 0), then the value of is:
(1) 11 (2) 15 (3) 17 (4) 13

ANSWERS: (1) 2 (2) 1 (3) 2 (4) 4 (5) 1 (6) 1 (7) 4 (8) 1 (9) 4 (10) 4 (11) 1 (12) 2 (13) 1 (14) 4 (15) 1 (16) 2 (17) 1 (18) 3 (19) 1 (20) 4 (21) 4 (22) 2 (23) 1 (24) 2 (25) 4 (26) 1 (27) 3 (28) 4 (29) 4

అక్షరం

ప్రజాశక్తి
www.prajasakti.com
facebook/prajasakti, twitter/prajasakti

4 | విజయవాడ
సోమవారం 22 సెప్టెంబర్ 2025



మతములన్నియు మాసిపోవును
జ్ఞానమొక్కటె నిలిచి వెలుగును
.....
మంచియన్నది మాలయైతే
మాల నేనగుదున్ !

- గురజాడ అప్పారావు

రక్తసిక్త గాజా

భయంకర అగ్ని క్షిపణుల
భీకర మృత్యు శబ్దాలతో మండి మండి
శవాలగుట్టలు నిండి నిండి
మానవ మృగపు కోరల్లో చిక్కుకున్న
మారణహోమపు గాజా –

పసి పిల్లల ఆకలి కేకల నకనకలతో
ఎండిన డొక్కల ఎముకల గూళ్ళ
పసి రోజాల గాజా –

ఆదుకునే ఆహారం కోసం
తొక్కుకుని రక్తాలు కక్కుకుని
దారుణ మారణాలకు గురై
గూడుకట్టుకున్న రక్తాశ్రువులై
రక్తపుటేరులై పారుతున్న
రక్తసిక్త గాజా –

కిరాతక, నరహంతక నెతన్యాహు
రాక్షస రణ పిపాసత్వంతో
నిత్య మృత్యు ఘోష గాజాను చూస్తూ
కన్నీరై కరగని, కన్నెర్ర చేయని ప్రపంచమా
మానవీయ లక్షణాలు లేని మృగత్వమా
మీరెందుకు?
మీ నిరర్థక రాజకీయ
'సౌఖ్య' రాజ్యసమితి ఏర్పడి ఎందుకు?

– ఎ.జనార్ధనం, 96420 11281

ఓ సారి, నుయ్యినీ అడగాలి!

ఊపిరి ఉంటుండగానే
పీక వరకు పూడ్చేసిన నుయ్యి
ఉన్న ఒక్క కన్నూ సొట్టయ్యిపోయి
ఊరి చెత్త కుండీగానూ
ప్రజల బాగునే చూస్తోంది

తన జీవధారతో
చుట్టూ ఊరిని మొలిపించి
'ఒక్క నుయ్యి నీరు తాగినోళ్ళమని'
అందరితో చేయి చేయి కలిపించినా
చివరకు తనే అనాథగా మిగిలింది!

కుల మత బేధం లేని
ఊరందరి బంధువై
ఏ అర్ధరాతిరి పిలిచినా
చల్లని నీటితో బదులిచ్చే నుయ్యి
నేడు గొంతెండి మూగబోయింది!

చేతులు కందకుండా
భుజాలు నొప్పెట్టకుండా
చూసుకున్న సుఖాలకు తోడు
నడుం వాల్చేసిన ఊరి మర్మం
నుయ్యినీ ఓ సారి అడిగి తీరాలి!

దోసిల్లు పట్టి తాగినన్నాళ్ళు
కిడ్నీల్లో ఏ కీడు చొరబడలే!
ఒక్కసారి, గుర్తుకు వస్తే బాగున్ను
పూడ్చేసింది నుయ్యిని కాదని!
నుయ్యిలాంటి అమ్మనేనని!

– వినోద్ కుత్తుం, 96343 14502

వర్షం పడని ఊరు!

వర్షం కురవని ఊరిని ఎప్పుడైనా చూశారా?
మా నేలపై చినుకు పడి ఏళ్ళు గడుస్తోంది
వానదేవత కరుణ కోసం పూజలు చేసినా
ఆకాశం వరం ఇవ్వలేదు చినుకు రాల్చలేదు.
చిత్రంగా ఉందా?
జల్లుల జాడలేక ఛిద్రమైన జీవితాలు
ఎండకు రాలిపోయిన చెట్ల ఆకులు
ఇంటిపై పేరుకున్న దుమ్ము కణాలు
పగుళ్ళ నెగళ్ళు పట్టిన పంట పొలాలు
వాగులోని ఇసుకలో చేపల ఈత
ఊరిలో ఎండిన గుండెల మోత
మా బతుకు దినదినగండం!

మేమేం తప్పు చేశాం?
వికృతంగా విధి కాటేస్తుందెందుకు?
వర్షం మా ఊరి పేరు మర్చిపోయింది
గుర్తు చేసేందుకు లేఖలు రాశాం గానీ
వానకు చదవడం రాదు కదా!

మేం ఎదురు చూశాం
వర్షం పడలేదు
వర్షం పడకపోతే ఊరు లేదు
ఊరు లేకపోతే వర్షానికి విలువేది?
మేఘాలు పక్కఊరి పొలాల్లో దిగి
నృత్యం చేస్తున్నాయి.
ఆ నాట్యం మేం విన్నాం
కానీ తాగలేకపోయాం
వాళ్ళంతా బాగుపడ్డారు
సొమ్ములు, సోకులు, డబ్బులు, షికార్లు
సాగుతోంది వాళ్ళకలాగ ...
వాన తప్పిపోయిందంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాం
వెతికి పెట్టమని వేడుకున్నాం
వయసెంత అంటే లెక్క లేనంతని,
రంగు ఎలా ఉంటుంటుందే పారదర్శకంగా అని,
చివరిసారి కనిపించింది పక్క ఊరి పంటపొలంలో అని,
నిక్కచ్చిగా చెప్పుకొచ్చాం
సైరన్ పెట్టారు మాకు వినిపించింది
కానీ, వాన ఆచూకీ కనిపించలేదు
ఊరిని బాగు చేసే దారేది?
మట్టి కొట్టుకుపోయిన ఇళ్ళపై
చినుకు పడేదెప్పుడు?
పశువులు బతికే అవకాశం దొరికేదెప్పుడు?
బిడ్డను కనేందుకు తపించిపోయేవాళ్ళ
ఆశలు అడియాశలు కావడమేనా?
ఊరు శ్మశానమై పోతోంది
ఒక్క చినుకు తడి
ఒకే ఒక్క చినుకు పడి
మా గుండెల్లో ఆశలు మొలకెత్తనివ్వు
ఊరంతా ఆకాశం వైపు చూస్తోంది
ఆకాశం మౌనంగా ఉంది
ఆకాశం ఎప్పుడూ
మౌనంగానే ఉంటుంది
ఆశల వానలను ఆవిరి చేస్తూ..
నిరాశల ఎండను కురిపిస్తూ..
ఆకాశం అంటే ప్రభుత్వం
వర్షం అంటే రాజకీయ నాయకుడి వాగ్దానం
ఎప్పటికీ రాదు... నెరవేరదు!

– శ్రీను పైండ్ల, 93944 50105

కవీ – కవిత్వమూ– 'ప్రజాకవి' జాషువా

సందర్భం

తెలుగు సాహిత్యంలో గుర్రం జాషువా పాత్ర, ప్రభావమూ ప్రత్యేకమైనవి. సాంప్రదాయ పద్యాలకు కొత్తదనం జోడించి, కవిత్వానికి సామాజిక ప్రయోజనాన్ని కల్పించిన గొప్ప కవి జాషువా. 'మరణం లేని మానవత్వాన్ని కామించు కవితా వీణియపై నే మ్రోయించిన వ్యధాతంత్రులే నా ఖండకావ్యాలు' అన్న ప్రజాకవి జాషువా పద్య శైలి చాలా విశిష్టమైనది. ఆయన తన పద్యాల్లో రాసిన ప్రతి పదంలోనూ ఒక గాంభీర్యం, లోతైన భావంతో కూడి, సామాన్యులకు కూడా సులభంగా అర్థమయ్యే సరళమైన భాషను ఉపయోగించారు. పద్యాల్లో సామాజిక అంశాలు, దళితుల జీవితాలు, సామాజిక అసమానతలు, మానవీయ విలువలు, అణచివేత, అంటరానితనం వంటి అంశాలను ఎంతో భావోద్వేగంతో, చాలా సూటిగా స్పష్టంగా తన కవిత్వంలో ప్రస్తావించి, సమాజంలో మార్పు కోసం కృషి చేసిన మహనీయుడు జాషువా. ఆయన రచనలు ప్రజాపక్షం. ఈ లక్షణాల వల్లనే జాషువా 'కవిసమ్రాట్'గా గుర్తింపు పొందారు.

కవుల గురించి, కవిత్వం గురించి, భాష గురించి కూడా తన కాలంలో ఎక్కువగానే స్పృశించారు జాషువా. 1934 అక్టోబర్, నవంబర్ నెలల సంచిక ఆంధ్ర సాహిత్య పరిషత్‌లో ప్రచురితమైన ఈ కింది పద్యం ఆ కోవలోనిదే.

తెలుగు సాహిత్య సుందరీ దేహవల్లి
కెరవుసొమ్ముల సొగసు రానీక హృదయ
మెఱింగి మధురంపు నడకలు గఱపవలయు
నది కవిత్వం బతఁడు శారదకు గురుఁడు"

ఈ పద్యంలో జాషువా, తెలుగు సాహిత్యాన్ని ఒక అందమైన యువతిగా పోల్చారు. ఆ యువతికి కృత్రిమమైన, అరువు తెచ్చుకున్న ఆభరణాలు లేదా అలంకారాలు అవసరం లేదంటూనే, నిజమైన కవిత్వం కేవలం బాహ్య అలంకారాల మీద ఆధారపడకూడదు అంటారు. కవిత్వం యొక్క శైలి, నడక చాలా మృదువుగా, హృదయాన్ని తాకేలా, సహజమైన భావాలతో పద్యం ఉండాలి అని, ఎవరైతే ఇలాంటి కవిత్వాన్ని సృష్టిస్తారో, ఆ కవియే నిజమైన కవి అని, అలాంటివాడు సాక్షాత్తు సరస్వతీదేవికే గురువుతో సమానమని పేర్కొన్నారు జాషువా. కవిత్వానికి ఉండాల్సిన సహజత్వాన్ని, నిష్కపటమైన భావాన్ని స్పష్టంగా చెప్పారు.

ఒక వ్యక్తి యొక్క గొప్పతనం అతని పుట్టిన కులం, జాతి, మతం మీద ఆధారపడి ఉండదు. అతనిలో ఉన్న ధైర్యం, ఆత్మగౌరవం, ప్రతిభలే అతని నిజమైన గుర్తింపు. ఎవరైనా

తమను తక్కువగా చూసినా, కించపరిచినా, మన సంస్కృతి, భాష, వ్యక్తిత్వం పట్ల గర్వంగా ఉండాలి. ధైర్యంగా నిలబడాలి. తన నైపుణ్యంతో, పౌరుషంతో ఒక వ్యక్తి సమాజంలో ఉన్నత స్థానాన్ని పొందగలడు అనే సందేశాన్ని ఈ పద్యంలో జాషువా ఎలా చెప్పారో చూడండి.

తూరుపు టిటలేయం బని
పేరందిన తెల్గుభాష పెంపారు ధరన్
వీరకులంబున బుట్టితి
పౌరుష గుణ ముగ్గబాల బడసినవాడన్

'ముసాఫరులు'లోని ఈ పద్యం జాషువా గారి గొప్ప ఆత్మగౌరవాన్ని, ధైర్యాన్ని, తెలుగు భాష పట్ల ఆయనకు ఉన్న అభిమానాన్ని చాలా స్పష్టంగా తెలియజేస్తుంది.

పాశ్చాత్య దేశాలకు మాత్రమే జ్ఞానం పరిమితం కాలేదు, తూర్పు దేశాలకు కూడా అపారమైన విద్యాసంపద ఉందని మొదటి పాదంలో సగర్వంగా చెప్పారు. రెండవ పాదంలో– 'ఈ ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు పొందిన తెలుగు భాషకు నేను చెందినవాడిని' అని చెప్పడం ద్వారా, తన గొప్పదనానికి తన భాష కూడా ఒక కారణమని తెలియజేస్తున్నారు. మూడవ పాదంలో కుల వివక్షను ఎదుర్కొన్న కవి ఆత్మగౌరవ ప్రకటన ఇది. కేవలం కులం పేరుతో తనను తక్కువగా చూడలేరని ఆయన గట్టిగా చెబుతున్నారు. ఆఖరి పాదంలో ధైర్యసాహసాలు, ఆత్మవిశ్వాసం తనకు సహజంగా ఉన్నాయని, అవే తన నిజమైన గుర్తింపు అని స్పష్టం చేశారు.

ఈ కింది పద్యంలో మంచి కవిత్వం స్పష్టంగా, భావోద్వేగాలను రేకెత్తించేదిగా ఉండాలని, దానిని సృష్టించే కవి మంచి వ్యక్తి అయి ఉండాలని, ఈ రెండు లక్షణాలు ఉన్నప్పుడు మాత్రమే ఉత్తమమైన కవిత్వం పుడుతుంది అంటారు జాషువా. ఎలాగో చూడండి.

'కవనము నిర్దుష్టంబై
వివిధ రసోత్క ష్టమైన విధము కవియుం
బ్రవిమల చరిత్రుడౌటయు
నవసర మని ఋజువుచేసె నమతాశయుడై'

అన్నారు.

కవిత్వం, కవి ఎలా ఉండాలో ఈ పద్యం వివరిస్తోంది. 'కవిత కేవలం పదాల కూర్పు మాత్రమే కాదు. అది నిర్దుష్టంగా ఉండాలి. చెప్పదలుచుకున్న విషయం స్పష్టంగా, సంక్షిప్తంగా ఉండాలి. అనవసరమైన పదాలు, వాక్యాలు ఉండకూడదు. కవి తన భావాలను సూటిగా, బలంగా వ్యక్తీకరించాలి. కవిత రసోత్కృష్టమైనదిగా ఉండాలి. అంటే, చదివినప్పుడు పాఠకుడికి రసానుభూతి కలగాలి. కవి యొక్క వ్యక్తిత్వం, నడవడిక స్వచ్ఛంగా, పవిత్రంగా ఉండాలి. కవి యొక్క వ్యక్తిత్వం అతని కవిత్వంపై ప్రభావం చూపుతుంది.' అని చెబుతూ... కవిత్వం గొప్పతనాన్ని, కవి ప్రాముఖ్యతను లోకానికి చాటారు జాషువా ఈ పద్యంలో.

రాజుకు, సుకవికి భేదాన్ని వివరిస్తూ జాషువా రాసిన ఈ పద్యం విననని, చదవని కవి అంటూ తెలుగు నేలపై ఉండరేమో!

రాజు మరణించే నొకతార రాలిపోయె
సుకవి మరణించె నొకతార గగనమెక్కె
రాజు జీవించు రాతి విగ్రహములందు
సుకవి జీవించు ప్రజల నాలుకల యందు

ఇక్కడ 'రాజు' అంటే అధికారం, భోగం, ఐశ్వర్యం ఉన్న వ్యక్తి. రాజు మరణించినప్పుడు ఒక నక్షత్రం రాలిపోయినట్లుగా సమాజం భావించింది. అంటే ఆ నక్షత్రం కేవలం భూమిని తాకి, అదృశ్యమైనట్లుగా రాజుల కీర్తి కూడా వారి మరణంతో అంతమైపోతుంది. సమాజంపై వారి ప్రభావం తక్కువ. కవి మరణించినప్పుడు ఒక నక్షత్రం ఆకాశంలోకి ఎక్కుతుంది. కవి ఒక మంచి ఆలోచనను, భావాన్ని సృష్టిస్తాడు. అది అతని మరణానంతరం కూడా శాశ్వతంగా నిలిచిపోతుంది. అంటే అతని కీర్తి, ప్రభావం ప్రపంచం అంతా వ్యాపిస్తుంది. ఇక్కడ శాశ్వతత్వం కవికే దక్కింది అని చూపించిన జాషువా.. మూడవ పాదంలో– 'రాజు జీవించు రాతి విగ్రహములందు / సుకవి జీవించు ప్రజల నాల్కల యందు' అన్నారు. జాషువా ఈ పద్యాన్ని రాసి దశాబ్దాలు గడిచినా, ఇప్పటికీ మనం దానిని గుర్తుంచుకున్నాము. మాట్లాడుకుంటున్నాం. అంటే.. సుకవి ప్రజల మనసులలో నిత్యం సజీవంగా ఉంటారని అర్థం.

జాషువా పద్య శైలి కేవలం సరళత, భావోద్వేగం, సామాజిక స్పృహ మాత్రమే కాదు, ఇంకా ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఆయన చాలా సులభమైన పదాలను ఉపయోగిస్తూనే, వాటిని ఎంతో శక్తిమంతంగా, లోతైన భావాలను వ్యక్తపరిచేలా కూరుస్తారు. జాషువా వాడిన పదాలు పాఠకుల హృదయాన్ని సూటిగా తాకుతూనే సామాజిక స్పృహకు తార్కాణాలుగా నిలుస్తాయి. జాషువా తన పద్యాల్లో ప్రాచీన తెలుగు పద్య సంప్రదాయాన్ని పాటిస్తూనే, సామాజిక సమస్యలు, ఆధునిక భావాలను కవితా వస్తువుగా ఎంచుకున్నారు. ఇది ఆయన శైలికి ఒక ప్రత్యేకత. సమాజంలోని అణచివేయబడిన ప్రజల గురించి, పేదరికం గురించి 'గబ్బిలం'ను ప్రతీకగా చేసుకుని ఎంతో అద్భుతంగా పద్యాలు రాసి, తెలుగు సాహితీ చరిత్రలో ఎనలేని కీర్తి ప్రతిష్టలు పొందారు. 'కాదేది కవితకనర్హం' అన్నట్లుగా, తన చుట్టూ ఉన్న ప్రతి విషయాన్ని కవిత్వంగా మార్చారు. తన పద్యాల్లో ప్రధానంగా కరుణరసం ఉన్నప్పటికీ, దానిలో నిగూఢంగా వీర రసం కూడా ఉంటుంది.

జాషువాకు కవి విశారద, కవి దిగ్గజ, నవయుగ కవి చక్రవర్తి, కవి సమ్రాట్, కళాప్రపూర్ణ, పద్మభూషణ్ మొదలైన ఎన్నో బిరుదులు ఉండవచ్చు గాక, కానీ తాను మొదటి సన్మానంలో పొందిన పది శేర్ల పెసలు, తన స్వగ్రామంలో మొదటిగా జరిగిన సన్మానంలో పొందిన రూ.116 ల బహుమతి తనకు గొప్ప అనుభూతి అని ఆయనే ఒక పద్యంలో చెప్పుకున్నారు. జాషువా జీవితం ఒక పోరాటం. చిన్నతనం నుంచే ఎన్నో అవమానాలు, కష్టాలను ఎదుర్కొన్నారు. తన కవిత్వాన్ని ఆయుధంగా మలచుకొని సమాజంలోని మూఢాచారాలపై తిరగబడ్డారు. జాషువా కవిత్వంలోని భావోద్వేగానికి, లోతైన సామాజిక దృక్పథానికి తెలుగు సాహిత్యం ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

(సెప్టెంబర్ 28 : జాషువా 130వ జయంతి)

– విల్సన్ రావు కొమ్మవరపు
89854 35515

27న '.. ప్రేమతో నాన్న' ఆవిష్కరణ సభ

అంతర్జాతీయ కుమార్తెల దినోత్సవం పురస్కరించుకొని – జాలాది రత్న సుధీర్ రచించిన – కుమార్తెకు ... ప్రేమతో నాన్న – పుస్తకావిష్కరణ సభ 27 సెప్టెంబర్ 2025 శనివారం సాయంత్రం రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతుంది. ఈ సభలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి, సి.ఎస్. రాంబాబు, దినకర్ బాబు ఐఏఎస్ (రి), రచయిత్రి పల్లవి, కవయిత్రి దేవనపల్లి వీణా వాణి తదితరులు పాల్గొంటారు.

– పాలపిట్ట బుక్స్

28న నల్ల పద్యం పరిచయ సభ

కవి పిన్నంశెట్టి కిషన్ రాసిన నల్ల పద్యం కవితా సంపుటి పుస్తక పరిచయ సభ ఈ నెల 28న ఆదివారం ఉదయం 10 గంటలకు కరీంనగర్ ఫిలిం భవన్‌లో జరుగుతుంది. సభకు సి.వి. కుమార్ అధ్యక్షత వహిస్తారు. అన్నవరం దేవేందర్, పి.ఎస్.రవీంద్ర, డాక్టర్ రఘురామన్, పుప్పాల శ్రీరామ్ మాట్లాడతారు.

– దామరకుంట శంకరయ్య, తెలంగాణ రచయితల వేదిక

రాజాం రచయితల వేదిక 128వ సమావేశం

సెప్టెంబరు నెల 28 ఆదివారం ఉదయం 10 గంటలకు విజయనగరం జిల్లా రాజాంలో గల విద్యానికేతన్ పాఠశాలలో రాజాం రచయితల వేదిక 128వ సమావేశం జరుగుతుంది. సభకు నేతేటి గణేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. 'పన్నె వీడని నన్నెచోడుడు' అనే అంశంపై గార రంగనాథం ప్రసంగిస్తారు.

అజమాయిషీ లేని ఆకాశమే ఎజెండా

సమీక్ష

చల్లపల్లి స్వరూపరాణి

చల్లపల్లి స్వరూపరాణి 'మంకెన పువ్వు' నుంచి 'అల్లిక' వరకు మనిషిని ప్రతిష్టించుకోవల్సిన అవసరాన్ని గట్టిగా వినిపిస్తున్నారు. పురుషాహంకారాన్ని, కులాధిపత్యాన్ని ప్రశ్నిస్తూనే దేశీయ ఫాసిజాన్ని కడిగి పారేస్తున్నారు. ఆమె కవిత్వం నిండా కుట్రల ప్రతిబింబాల పరావర్తనాలు చిత్రీకరణ ఉంది. తొలి దళిత స్త్రీవాద కవయిత్రిగా స్వరూపరాణి ప్రయాణం మూడు దశాబ్దాల కాలానికి చేరుకుంది. వాస్తవిక దృష్టితో పాటు కవిత్వంలో కళాత్మకత ఉంటుంది. దళితన వాడల, బహుజన జనాల మానసిక సంఘర్షణ, ఉద్యమ స్ఫూర్తి, చైతన్యపు జాడలు, మనువు మాటల పట్ల ధిక్కారం, మత రాజకీయాల పట్ల నిరసన కనిపిస్తాయి. మూడు కవితా సంపుటాల్లోను ఆమె స్వరంలో అచ్చంగా పల్లెటూరి దళిత బహుజన ఆత్మ కనిపిస్తుంది. మనం అనుకునే నాగరిక భాషలో కవిత్వం చెప్పాలనే నియమం ఆమెకి లేదు. మూలాలను గుర్తుచేసే కవిత్వం ఆమెది. గుండెల్ని కదిలించే వాక్యం ఆమెది. గంపెడు చీకట్లను చూపిస్తూనే, వెలుగు దారుల్లో నడిపిస్తుంది. కుల కవచ కుండలాలను నిలదీస్తుంది. అమ్మ చీర కొంగును అక్షరంగా ప్రకటించిన స్వరూప రాణికి వెలుతురు నాటే ధైర్యం ఉంది. ఊపిరి నింపే ఆదిమాగానం స్వరూపారాణి కవిత్వం. నిద్ర లేపే వేకువ పిట్టచప్పుడు ఆమె అక్షరాలకి ఉంది.

21వ శతాబ్దంలో ప్రపంచం వేగంగా కదులుతోంది. సాంకేతికత పరుగులు తీస్తోంది. ప్రపంచం మరీ చిన్నది అయిపోయింది. కానీ, మనుషులు వెనక్కి వెళ్తున్నారు. ఆలోచనల్లో అపసవ్యత ప్రవేశించింది. మరీ ముఖ్యంగా యువతరం ఆలోచనలు కురచవైపోయాయి. నమ్మకాల చుట్టూ తిరుగుతున్నాయి. మతాలను మనసులోకి ఎక్కించుకున్నారు. సనాతనం దారి తప్పింది. పాలకులకు మతం మత్తు మందయింది. అది అంతటా వ్యాపిస్తుంది. జనం చర్చిలో నిండిపోతున్నారు. మసీదుల్లో గుంపులు కడుతున్నారు. గుడి

లోపల, బయట తిరుగుతున్నారు. భక్తి తీవ్రస్థాయిలో పెరిగింది. సంస్కారం, మానవత్వం విషయంలో మాత్రం వెనుకడుగే ఉంది.

అన్నింటా ఒక నియంత్రణ నడుస్తోంది. సనాతనం కాపలా కాస్తోంది. ఒక చీకటి రుతువు వ్యాపిస్తోంది. తిండి మీద నిఘా, కట్టుకునే బట్ట మీద నిఘా, భక్తి మీద నిఘా, చదువు మీద నిఘా. అంతా రామమయం అంటూనే నిఘా మయంగా ఉంది. ఇలాంటివి అన్నీ స్వరూప రాణి గుండెల్లో అల్లకల్లోలం సృష్టిస్తున్న సమయంలో కవిత్వంగా రూపం మార్చుకున్నాయి. అంబేద్కర్ తాత్వికత, పూలే ఆలోచనలు, బుద్ధుని మార్గం ఆమె కవిత్వానికి నీడలుగా చెప్పవచ్చు.

స్వరూప రాణి మూడు కవిత్వ సంపుటాలని పరిశీలించినప్పుడు ఆమె అజమాయిషీ లేని ఆకాశాన్ని కోరుతోంది, కాదు; ఆజ్ఞాపిస్తోంది అని స్పష్టంగా చెప్పవచ్చు. ఆమె స్వరంలో చెంచిత వినిపిస్తుంది, ఆమె కవితలో నల్ల చీమల కవాతు కనిపిస్తుంది. ఎవరైనా ఏం కోరుకుంటారు? ఏమి ఆశిస్తారు? పిడికెడు స్వేచ్ఛ, మనుషుల సమూహంలో ఏకత్వం, మనిషికి మనిషికి మధ్య వంతెనలు లేని కలయిక ... ఆమె కవిత్వం నిండా ఇదే ఎజెండా ఉంది. పునాది నుంచి మాట్లాడుతుంది. దళిత గొంతు కుల సవారి చేసే వాక్యం రాసింది. హృదయంలో ఆత్మాభిమానం, రక్తంలో ధిక్కారనాదం స్వరూపారాణికి పచ్చడితో పెట్టిన విద్య.

ఆమె కవిత్వంలో మూడు కోణాలు ఉన్నాయి. ఆమెది దళిత బహుజన స్త్రీ ముప్పేట ముడితో అల్లిక చేసిన కవిత్వం. సాఫీగా సాగిపోయే వాక్యాలు, శిల్పం మీద పట్టు, సువిశాలపు వాకిలి కోరుకునే విశాలమైన పరిధి, పొడిగింపబడుతున్న పరాధీనతను కత్తిరించే పదును ఆమె సొంతం. మంకెన పూవు కవితా సంపుటిలో 'ఊళ్లో వాళ్ళందరికీ మా నాన్న లోకువైతే ఆయనకి మా అమ్మ లోకువ' ఈ ఒక్క వాక్యం ద్వారా రెండు అస్తిత్వవాద ఉద్యమాల్ని చెప్పగలిగింది. తన మూడు కవితా సంపుటాల్లోనూ అమ్మని గొప్పగా ఆవిష్కరించింది. ఆమె కవిత్వంలో అప్పటినుంచి ఇప్పటివరకు సమకాలీన సంఘటనల మీద రాసినవన్నీ కూడా ఆమె వేదనతో పాటూ, తక్షణ స్పందనను, నిరసనను తెలియజేస్తాయి. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా ఆమె స్పందించారు. యుద్ధ వ్యతిరేకంగా నినదించారు. స్త్రీల అణచివేతను ప్రశ్నించారు. ఆహార నిషేధం మీద మాట్లాడారు. పసి పిల్లల మీద జరిగే అకృత్యాలు, దళితుల మీద జరిగే దాడులు, మైనారిటీల మీద జరిగే దాడులను నిలదీశారు. బెంగళూరులో ముస్కాన్ అనే యువత మీద జరిగిన దాడికి 'హిజాబ్ నా మ్యాగ్నాకార్టా' అంటూ శూలపు ముఖాలను హెచ్చరించారు. ఆదివాసిని బొద్రాయిగా చిత్రీకరించారు. నేలకి తొలిచూపుల బిడ్డ అంటూ హత్తుకున్నారు. మనిషి రక్తం రుచి మరిగిన దేశభక్తిని గుర్తించమంటున్నారు. అధర్మం నాలుగు పాదాల మీద నిలబడి ఆవులిస్తుంది, నాలుగు కాళ్ల గొడ్డు దేశ పటం మీద అడ్డంగా పొణుకొని ఉంది... ఇలాంటి వాక్యాలు ఆమె కవిత్వ శక్తిని నిరూపిస్తాయి. నల్లమల విధ్వంసాన్ని గానం చేస్తున్నారు. జీవం నిండిన నల్ల చలవ పందిరిగా నల్లమలను చెప్పడం ఆమెలోని కళాతత్వం కనిపిస్తుంది. అలాగే జాతర్లలోను, తిరునాళ్లలోనూ, ఉత్సవాల్లోనూ, సంక్రాంతి సంబరాల్లోనూ ఆడపిల్ల ఒంటి వాసన కోసం, దేహ ప్రదర్శనను తిలకించడం కోసం, మగ మర్యాదస్తులందరూ చుట్టుముట్టి చప్పట్లు కొట్టే విన్యాసాన్ని అసహ్యించుకున్నారు. ఆమె తన కొన్ని వ్యక్తిగత అనుభూతులను కూడా మంచి కవిత్వంగా మలిచారు. నాన్ననీ, తాతని, అమ్మని, హాస్టల్‌ని, మిత్రురాలని, పుస్తకాన్ని హృదయంలోకి తీసుకున్నారు. దేశ దేశాల నల్ల చీమలు, బొద్రాయి, మామిడిపళ్ళ రక్తం, వెలి గిన్నె, చందమామను సిబ్బిరేకుతో పోల్చడం, అలగా జెండర్, జ్ఞాపకాల చూరు, బఫెలో నేషనలిజం, చెరువుని సహారా ఎడారిగా చెప్పడం, మాకు నీరంటే హెచ్‌టుఓ మాత్రమే కాదు, ఒక మహా ఉద్యమం మహద్ చెరువు పోరాటం ... ఇట్లాంటివన్నీ కవిత్వాభిమానులను ఆకట్టుకుంటాయి.

స్వరూప రాణి విత్తనాలు లాంటి అక్షరాలను చల్లుతోంది. అక్షరాలకు నెత్తురుని తాపుతోంది. విత్తనం మొలకెత్తుతుంది. కొమ్మవుతుంది. పూలు పూసి కాయలు కాస్తుంది. వ్యాపిస్తుంది. గాలి నిండా ప్రతిధ్వనిస్తుంది. పదునైన వ్యంగ్యం, తీవ్రమైన అధిక్షేపం చాలా సులువుగా వాక్యాల్లో ప్రవహిస్తాయి. మొదటి రెండు కవితా సంపుటల్లోనూ వాక్యాలు కాస్త వదులుగా అనిపిస్తున్నా, వాక్యంలోని తీవ్రత, స్పష్టత మనల్ని చదివింపజేస్తాయి. 'అల్లిక'తో ఆమె కవిత్వం అల్లిక మరింత చిక్కబడింది. మంకెన పూవు, వేకువపిట్ట, అల్లిక మూడింటి మార్గం, సారం ఒక్కటే!

– సుంకర గోపాలయ్య
94926 38547

దేవుడూ చదువుకున్నాడు కదా!

తను
ప్రతి చోటా ఇద్దరే!
ఒక్కరిగా ఉంటే భయమని
ఒక్కరే ఇద్దరనే నటన నాటుకున్నారు.

ఏ నిజం దాడి చేస్తుందోనని
ఒకరిని మార్చి ఇంకొకరులా
రోజూ యుద్ధమే లోపల!

అందుకే
ఒకడి చేతిలో వల
మరొకడి చేతిలో తీయని రెండు మాటలు

ఒకడు ముఖాలపై చప్పుడుతో
మంచిని రంగు కలిపి పల్చగా చల్లుతాడు
ఇంకోడు తెలివిని మరిగించి
రుచి మార్చి ఆకలిని వెంట తిప్పుకుంటాడు

ఒకడి అడుగు గోతులు తీస్తుంటే
మరొకడి చేతులు విషానికి వేషం వేస్తున్నాయి
ఒకడి దారిలో పొగడ్తల మరకలు
ఇంకోడు దారిలో తిట్లతో ఊరేగింపు

ఒకడు తప్పులతో
తెలివిగా కలసి జీవిస్తుంటే
ఇంకొకడు కనిపించకుండా
ముసుగును ప్రేమిస్తాడు

ఒకడు దేవుడిని పూజలతో
వాటేసుకుంటాడు
ఇంకొకడు మంత్రాలనే మార్చి
దేవుడినే మాయ చేస్తాడు

కానీ ఒక్కరిలో ఇద్దరున్నా
నిజం ఏ ఒక్కరికి అర్థం కాలేదు
లోపాలని పాపాలుగా మోస్తూ ...
మనుషులు విరిగి పడుతుంటే
చూస్తూ కూర్చోడు
మనిషి రూపంలోనైనా ఒక్కడే వచ్చి
కాలాన్ని మాట్లాడిస్తాడు
ఎంతైనా
దేవుడూ చదువుకున్నాడు కదా!

– చందలూరి నారాయణరావు
97044 37247

నేపాల్ నుండి చైనాకు ప్రత్యక్ష విమాన సర్వీసులు

ఖాట్మండు : నేపాల్ నుండి చైనాకు ప్రత్యక్ష విమాన సర్వీసులను ప్రారంభించనున్నట్లు నేపాల్ ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. నేపాల్ రాజధాని ఖాట్మండు నుండి చైనాలోని గ్వాంగ్‌జౌకు గురువారం నుండి ప్రత్యక్ష విమానాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. మొదటిసారిగా ఖాట్మండు- గ్వాంగ్‌జౌ-ఖాట్మండు విమానసర్వీసు కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు నేపాల్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ (ఎన్ఎజి) ప్రతినిధి మనోజ్‌కుమార్‌షా తెలిపారు. ఈ లైన్‌లో వారానికిమూడు విమానాలు తిరుగుతాయని అన్నారు. మొదటి విమాన సర్వీసు గురువారం, రెండవది సెప్టెంబర్ 28 షెడ్యూల్ చేయబడ్డాయని అన్నారు. ఆ తర్వాత, ప్రతి ఆది, మంగళ, శనివారాల్లో గ్వాంగ్‌జౌకు సర్వీసులు ఉంటాయని ఆయన వివరించారు. ఈ సర్వీసుల ప్రారంభంతో నేపాల్ జాతీయ ఎయిర్‌లైన్ సంస్థ ఇప్పుడు తొమ్మిది దేశాలకు విమాన సర్వీసులను నడుపుతోందని ఎన్ఎసి తెలిపింది.

ఏ రాష్ట్రంపైనా ఏ భాషనూ రుద్దడం లేదు

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

చెన్నయ్ : కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రంపైనా ఏ భాషనూ బలవంతంగా రుద్దడం లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఐఐటి - మద్రాస్‌లో ఆదివారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. త్రిభాషా అంశంపై పార్లమెంటులో ఇప్పటికే స్పష్టత ఇచ్చామని, అయితే కొందరు రాజకీయ ప్రేరేపితంగా పదేపదే విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తమిళనాడు పాఠశాలలో తమిళం, ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ, మలయాళం, కన్నడ వంటి అనేక భాషలు బోధిస్తున్నారని, తమిళం, ఇంగ్లీష్ కాకుండా అనేక భాషలు బోధిస్తున్నప్పుడు మూడో భాషతో ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. 'ఒకటి నుంచి ఐదు వరకు రెండు భాషలు, ఆరు నుంచి పది వరకు మూడు భాషలు బోధించాలి. మాతృభాష తప్పనిసరి. మిగతా రెండు.. విద్యార్థుల ఐచ్ఛికాలు. కేంద్ర ప్రభుత్వం ఏ భాషనూ బలవంతంగా రుద్దడం లేదు. రాజకీయ భావజాలం ఉన్నవారు మాత్రమే దీన్ని వ్యతిరేకిస్తున్నారు. సమాజంలో కొత్త ఆలోచనను సష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు' అని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు.

శత్రువులపై ప్రతీకార చర్యలు

- అటార్నీ జనరల్ బోండీకి ట్రంప్ రహస్య సందేశం

వాషింగ్టన్: రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలంటూ అటార్నీ జనరల్ పామ్ బోండీకి అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ సూచిస్తూ.. ఓ పోస్టు పెట్టారు. అయితే ఈ పోస్టుపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. బోండీకి ట్రంప్ వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. బహిరంగంగా పోస్టు పెట్టారంటూ నెటిజన్లు పేర్కొంటున్నారు. అసలేం జరిగిందంటే.. తన రాజకీయ శత్రువులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందంటూ పామ్ బోండీతో ట్రంప్ పేర్కొన్నారు. 'మనం ఇక ఆలస్యం చేయలేం. ఇది మన కీర్తి, విశ్వసనీయతను చంపేస్తుంది. వారు నన్ను రెండుసార్లు అభిశంసించారు. అభియోగాలు మోపారు. న్యాయం జరగాల్సిన సమయం వచ్చింది' అని రాసుకొచ్చారు. ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ జేమ్స్ కోమీ, కాలిఫోర్నియా డెమోక్రటిక్ సెనెటర్ ఆడమ్ షిఫ్, న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటియా జేమ్స్‌ను ఉద్దేశిస్తూ ఆయన ఈ పోస్టు పెట్టారు. కొంతకాలం నుంచి వీరితో ట్రంప్‌కు వైరం నడుస్తోంది. ఈ క్రమంలో వారిపై చర్యలను తీసుకోవాలనే ఉద్దేశంతో ఆయన ఈ పోస్టు పెట్టినట్టుగా ఉంది.

ట్రంప్ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బోండీకి వ్యక్తిగతంగా మెసేజ్ పెట్టబోయి.. ఆయన ఆన్‌లైన్‌లో పెట్టి ఉంటారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అయితే, దీని గురించి అమెరికా అధికారులు స్పందించలేదు. మరోవైపు బోండీని ప్రశంసిస్తూ ట్రంప్ మరో పోస్టు పెట్టారు.

ఫ్యూన్ కొలువు కోసం 25 లక్షల దరఖాస్తులు

- దరఖాస్తుదారుల్లో ఇంజినీరింగ్, ఎంబిఎ, పిహెచ్‌డి, పిజి అభ్యర్థులు కూడా
- బిజెపి పాలిత రాజస్థాన్‌లో నిరుద్యోగతాండవం

జైపూర్ : దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోతుంది. చదువుకు తగిన జాబ్ రాకపోవడంతో ఏదో ఒక జాబ్‌లో సెటిలవ్వాలన్న ధోరణిలోకి వచ్చేస్తున్నారు. మరోవైపు కేంద్రంలోని మోడీ సర్కార్ డబుల్ ఇంజిన్ సర్కార్లు వస్తే..ఉద్ధరిస్తామంటూ సమస్యల్ని పట్టించుకోవటంలేదనటానికి ఉదాహరణలు ఎన్నో. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలుఉన్నా భర్తీచేయటంలేదు. నిరుద్యోగం ఎంతగా ప్రబలుతున్నదో చెప్పటానికి బిజెపి పాలిత రాజస్థాన్‌లో ఇటీవల ఫ్యూన్ పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్‌నే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మొత్తం 53,479 ఫ్యూన్ పోస్టుల కోసం దరఖాస్తులను ఆహ్వానించగా 24.76 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈ పోస్టులకు పదో తరగతి అర్హత కాగా.. దరఖాస్తు చేసుకున్నవారిలో డిగ్రీ/బిటెక్, ఎంఎస్‌సి, ఎంబిఎ, లా, పిహెచ్‌డి చేసిన వాళ్లు పెద్ద సంఖ్యలో ఉండటం గమనార్హం. ఫ్యూన్ పోస్టుల కోసం సుమారు 25 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజస్థాన్‌లో నిరుద్యోగ సమస్య ఏ స్థాయిలో ఉందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చని పలువురు కామెంట్లు పెడుతున్నారు. కాగా, దీనిపై పలువురు ఉద్యోగార్థులు స్పందించారు. 2018 నుంచి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నా. ఇంకా సక్సెస్ కాలేకపోయాను. కనీసం ఫ్యూన్ జాబ్ వచ్చినా కూడా నిరుద్యోగిగా ఉండే బాధ తప్పుతుందని జైపూర్‌లోని గోపాలపుర ప్రాంతంలో కోచింగ్ తీసుకుంటున్న కమల్ కిశోర్ తెలిపారు. తాను ఎంఎ, బిఇడి పూర్తి చేశానని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ఉద్యోగం రావడం అంటే జీవితానికి భద్రత అన్నట్లే.. ఫ్యూన్‌గా నీళ్లు ఇవ్వడమైనా సరే.. ఏ అవకాశాన్ని కోల్పోవద్దని భావించామని పీజీ పూర్తి చేసిన తనూజా యాదవ్, ఎంఎ, బిఇడి పూర్తి చేసిన సుమిత్రా చౌదరి అభిప్రాయపడ్డారు. కాగా, ఫ్యూన్ పోస్టుల కోసం చివరి ఐదు గంటల్లోనే దాదాపు 1.11 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. అంటే ప్రతి ఆరు సెకన్లకు ఒక అప్లికేషన్ నమోదైంది. ఇంత భారీ ట్రాఫిక్ కారణంగా సైట్ తరచూ క్రాష్ అయ్యింది. దీనివల్ల అప్లికేషన్ ప్రక్రియలో పలువురు సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్నారు. కొందరి డాక్యుమెంట్లు అప్‌లోడ్ కాలేవు. దీంతో అప్లికేషన్ గడువును పొడిగించాలని పలువురు నిరుద్యోగులు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను వేడుకుంటున్నారు. చిన్న చిన్న పోస్టులకు లక్షల్లో దరఖాస్తులు రావడం రాజస్థాన్‌లో ఇదే తొలిసారి ఏమీ కాదు. గతంలో 2399 ఫారెస్ట్ గార్డు పోస్టుల కోసం దాదాపు 22 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇదిలా ఉంటే, ప్రస్తుతం రాజస్థాన్‌లో అధికారిక లెక్కల ప్రకారం 18 లక్షల నిరుద్యోగులు రిజిస్టరయ్యారు. అయితే మొత్తం నిరుద్యోగుల సంఖ్య 35 లక్షల వరకు ఉండొచ్చని అంచనా.

స్వదేశీ వస్తువుల్నే వాడండి : ప్రధాని మోడీ

- నేటి నుంచి 'జిఎస్‌టి బచత్ ఉత్సవ్'

ప్రజాశక్తి - న్యూఢిల్లీ బ్యూరో

జిఎస్‌టి సంస్కరణలు దేశ వృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గతంలో దేశ తయారీ, నాణ్యత ఉన్నతంగా ఉండేవని, ఆ వైభవాన్ని తిరిగి పొందాలని ఆయన చెప్పారు. ఆదివారం ప్రధాని జాతినుద్దేశించి ప్రసంగించారు. నేటి నుంచి 'జిఎస్‌టి బచత్ ఉత్సవ్' ప్రారంభమవుతుండడంతో ప్రధాని మోడీ స్వదేశీని స్వీకరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. స్వావలంబన మంత్రంతో ముందుకు సాగాలని ప్రజలకు సూచించారు. దేశ ప్రజలకు ఏది అవసరమో.. దేశీయంగా ఏం తయారు చేయగలమో దాన్ని దేశీయంగానే తయారు చేయాలని పిలుపునిచ్చారు. జిఎస్‌టి రేట్ల తగ్గింపు, నియమాలు, నిబంధనలు, విధానాల సరళీకరణతో ఎంఎస్‌ఎంఈలు, చిన్నతరహా, కుటీర పరిశ్రమలు ఎంతో ప్రయోజనం పొందుతాయన్నారు. అమ్మకాలు సైతం పెరుగుతాయన్నారు. వాటిపై తక్కువ పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. దేశ శ్రేయస్సు శిఖరాగ్రంలో ఉన్నప్పుడు చిన్న తరహా కుటీర పరిశ్రమలు ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైనవన్నారు. మన పరిశ్రమలు ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండాలని, మనం ఉత్పత్తి చేసే వస్తువులు ప్రపంచంలోని అత్యుత్తమ ప్రమాణాలను అధిగమించాలని పిలుపునిచ్చారు. గత 11 ఏళలలో 250 మిలియన్ల మంది ప్రజలు పేదరికాన్ని అధిగమించారని తెలిపారు. 1.2 మిలియన్ల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపులు మధ్య తరగతికి గణనీయమైన ఉపశమనాన్ని అందించాయన్నారు. జిఎస్‌టి సంస్కరణలు గృహ నిర్మాణం, స్కూటర్లు, కార్లు, హోటల్స్ వంటి ఖర్చులను తగ్గిస్తాయన్నారు. పేదలు, మధ్యతరగతి రెండింతలు ప్రయోజనం పొందుతారని వెల్లడించారు. వివిధ రాష్ట్రాల్లో పన్నులు, టోల్‌ల సంక్లిష్టతల నుంచి విముక్తి కంపెనీలకు ఒక సవాలుగా ఉందన్నారు. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వస్తువులను రవాణా చేయడం చాలా కష్టంగా ఉందని, కంపెనీలు యూరప్‌కు రవాణా చేయడానికి ఇష్టపడతాయన్నారు. కొత్త సంస్కరణలు వ్యాపారాన్ని సులభతరం చేస్తాయని, వినియోగదారులపై భారాన్ని తగ్గిస్తాయని తెలిపారు. జిఎస్‌టి సంస్కరణలు పెట్టుబడులను ఆకర్షిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అభివృద్ధి పథంలో ప్రతీ రాష్ట్రాన్ని సమానంగా కలుపుతాయని వెల్లడించారు. 2017లో జిఎస్‌టి అమలు ఒక చారిత్రాత్మక అడుగు అని, ఇప్పుడు కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని తెలిపారు. కొత్త తరం జిఎస్‌టి సంస్కరణలు 'నాగరిక దేవో భవ'ను ప్రతిబింబిస్తాయన్నారు. నవరాత్రి మొదటి రోజు నుంచి ఆత్మనిర్భర్ భారత్ వైపు దేశం అడుగులు వేస్తుందన్నారు. వన్ నేషన్ వన్ ట్యాక్స్ కల సాకారమైందని అన్నారు. ఐటీ మినహాయింపు పరిమితి పెంపు, జిఎస్‌టి సంస్కరణలు ప్రజలకు రూ. 2.5 లక్షల కోట్లు ఆదా చేస్తాయన్నారు. ప్రతిరోజూ అవసరమైన వస్తువులు పన్ను రహితంగా లేదా 5 శాతం లేదా 18 శాతం జిఎస్‌టి కింద ఉంటాయని చెప్పారు.

పొరుగు దేశాలు కలిసివుండటం నేర్చుకోవాలి

- పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

లండన్ : పొరుగు దేశాలు పరస్పర సహకారంతో కలిసివుండటం నేర్చుకోవాలని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. లండన్‌లో ఆదివారం ప్రవాస పాకిస్థానీయుల సదస్సులో ఆయన ప్రసంగించారు. కశ్మీర్ సమస్యను పరిష్కరించకుండానే భారత్- పాక్ మధ్య సాధారణ సంబంధాలు ఏర్పడతాయని ఎవరైనా విశ్వసిస్తున్నారంటే.. వారు భ్రమలో జీవిస్తున్నట్లేనని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాంతీయంగా శాంతిని నెలకొల్పేందుకు భారత్ ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. భారత్- పాక్ రెండూ పొరుగు దేశాలని, కలిసి ఉండటం నేర్చుకోవాలని తెలిపారు. అయితే, కశ్మీర్ సమస్యకు పరిష్కారం లభించనంత వరకు ద్వైపాక్షిక సంబంధాలు సాధారణ స్థితికి చేరుకోలేవు అని చెప్పారు. కశ్మీరీ ప్రజల త్యాగాలను వృథా కానివ్వబోమని, భారత్ సహకారం అందించే బదులు.. పోరాట ధోరణిని అవలంబిస్తోందని విమర్శించారు. పహల్గాం ఘటనపై దర్యాప్తు చేయడానికి ఒక అంతర్జాతీయ కమిటీని ఏర్పాటు చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. శాంతియుతంగా జీవించాలా? లేదా పోరాటం కొనసాగించాలా అనేది మన చేతుల్లోనే ఉందని ఆయన ప్రవాసీయులను ఉద్దేశించి పేర్కొన్నారు.

పాలస్తీనాకు దేశంగా బ్రిటన్ గుర్తింపు

- కెనడా, ఆస్ట్రేలియా కూడా

గాజాలో ఇజ్రాయిల్ దాడుల్లో చనిపోయిన చిన్నారుల స్మారకార్థం సారాజేవోలో శాంతికపోతాలు ఎగురవేస్తున్న బాలలు

లండన్ : పాలస్తీనాను స్వయం ప్రతిపత్తి దేశంగా గుర్తిస్తున్నట్లు బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా దేశాలు అధికారికంగా ప్రకటించాయి. ఈ మేరకు బ్రిటన్ ప్రధానమంత్రి కెయిర్ స్టార్మర్ ఒక వీడియో సందేశాన్ని ఆదివారం విడుదల చేశారు. పాలస్తీనాలో యూదులకు జాతీయ నివాసం ఏర్పాటు చేస్తామని 108 ఏళ్ల క్రిందట చేసిన వివాదస్పద 'బల్ఫోర్ ప్రకటన', అలాగే 77 ఏళ్ల కిందట పాలస్తీనాలో బ్రిటీష్ స్వాధీన భూభాగంలో ఇజ్రాయిల్ ఏర్పాటు అనంతరం ఇప్పుడు చేసిన ప్రకటన చరిత్రాత్మకమైనది. ఇన్నాళ్లు పాలస్తీనా స్వయం ప్రతిపత్తిని గుర్తించకుండా బ్రిటన్ తొక్కిపెడుతూ వస్తోంది. ఇప్పుడు సుదీర్ఘకాల నిర్ణయాన్ని మార్చుకొని పాలస్తీనాకు గుర్తింపునిస్తూ ప్రకటన చేసింది. మధ్యప్రాచ్యంలో హింసాత్మక వాతావరణం పెరిగిపోతున్న నేపథ్యంలో శాంతియుత వాతావరణానికి దోహదం చేసే చర్యలకు కృషి చేస్తున్నామని బ్రిటన్ ప్రధాని స్టార్మర్ తెలిపారు. గాజాలో పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండకు ముగింపు పలకపోతే దీర్ఘకాలంలో తాము పాలస్తీనాను గుర్తించకుండా వస్తున్న నిర్ణయాన్ని మార్చుకోవాల్సివుంటుందని గత జులై నెలలో బ్రిటన్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాలస్తీనా దేశాన్ని గుర్తిస్తూ ఆదివారం నాడు చారిత్రాత్మక ప్రకటన చేసింది.

బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా ప్రకటన పట్ల పాలస్తీనా విదేశాంగ మంత్రిత్వ శాఖ హర్షం వ్యక్తం చేసింది. పశ్చిమ దేశాలు 'సాహసోపేత' నిర్ణయాలు తీసుకున్నాయని, ఇదే బాటలో అమెరికా లాంటి ఇతర దేశాలు కూడా పయణించాలని కోరింది. ఈ ప్రకటన పట్ల ఇజ్రాయిల్ తన అక్కసు వెళ్లగక్కింది. ఇది ఏకపక్ష ప్రకటన అని వాపోయింది. మరోవైపు గాజాలో ఇజ్రాయిల్ తన అమానవీయ దాడులను కొనసాగించింది. ఈ దాడుల్లో శనివారం సాయంత్రం నుంచి ఆదివారం వరకు మరో 55 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. మధ్య గాజాలోని బురేయిజ్‌లో జరిగిన ఇజ్రాయిల్ వైమానిక దాడిలో నలుగురు చిన్నారులు, దక్షణ లెబనాన్‌లోని బింట్ జెబెయిల్‌లో జరిగిన వైమానిక దాడిలో మరో ముగ్గురు చిన్నారులు చనిపోయారు.

ఇజ్రాయిల్ మారణకాండను కూడా గుర్తించాలి : జెరిమి కార్బిన్

పాలస్తీనా దేశాన్ని గుర్తిస్తూ బ్రిటన్ ప్రధాని చేసిన ప్రటకనను బ్రిటన్ లేబర్ పార్టీ మాజీ నాయకులు జెరిమి కార్బిన్ స్వాగతించారు. పాలస్తీనా గుర్తింపు కోసం నిర్విరామంగా పనిచేసినవారందరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు.

ఇక గాజాలో పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయిల్ చేస్తున్న జాతి విధ్వంసాన్ని కూడా గుర్తించాలని ఆయన కోరారు. మానవత్వంపై జరుగుతున్న అమానవీయ దాడులను అడ్డుకోవాలని, ఇజ్రాయిల్‌కు జరుగుతున్న ఆయుధ సరఫరాను అడ్డుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇజ్రాయిల్ మారణకాండపై ప్రజాగ్రహం

ప్రపంచవ్యాప్తంగా పాలస్తీనియన్లకు సంఘీభావం వెల్లువెత్తుతోంది. ఆగ్నేయ యూరప్‌లోని బోస్నియా-హర్జేగోవినాలో గత శుక్రవారం నుంచి ప్రజలు వివిధ రూపాల్లో ఇజ్రాయిల్ మారణకాండను ఖండిస్తూ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. రాజధాని నగరమైన సారాజేవోలో పాలస్తీయన్లకు మద్దతుగా అక్కడి ప్రజలు సంఘీభావ ప్రదర్శన నిర్వహించారు. ఇజ్రాయిల్ మారణకాండపై ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మేం కూడా ఇదే విధంగా యుద్ధ భయానక పరిస్థితులను ఎదుర్కొన్నాం. కాబట్టి గాజా ప్రజల పట్ల మాకు సానుభూతి ఉంది'. అని గళమెత్తారు. ప్లకార్డులు, బ్యానర్లతో భారీ ప్రదర్శన నిర్వహించారు. తక్షణమే ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని, అమాయకుల ప్రాణాలు కాపాడేవిధంగా ప్రపంచదేశాలు జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రపంచ అగ్రశ్రేణి శాస్త్రవేత్తల జాబితాలో

ఆరుగురు 'విజ్ఞాన్' అచార్యులకు చోటు

ప్రజాశక్తి - అమరావతిబ్యూరో

ప్రపంచంలో అగ్రశ్రేణి శాస్త్రవేత్తల జాబితాలో గుంటూరు జిల్లా వడ్లమూడి విజ్ఞాన్ విశ్వవిద్యాలయానికి చెందిన ఆరుగురు ఆచార్యులు చోటు దక్కించుకున్నారు. ఈ మేరకు విశ్వద్యాలయ వైస్ చాన్సలర్ పి. నాగభూషణ్ ప్రకటించారు. అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన సర్వేలో తమ వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ అంబటి రంగారావు, కె చంద్రశేఖర్, ప్రొఫెసర్ కె వెంకటరావు, డాక్టర్ రుద్రపాల్ మిథున్, డాక్టర్ జ్యోత్స్నాదేవి బోడపాటి, ప్రొఫెసర్ టి సుబ్బయ్య వరల్డ్ టాప్ 2 శాతం శాస్త్రవేత్తల్లో నిలిచారని తెలిపారు. గత సంవత్సరం వరకు ఉత్తమ శాస్త్రవేత్తల సమాచారం సేకరించి..శాస్త్ర గణాంకాల ప్రమాణాలను పరిగణలోకి తీసుకొని శాస్త్ర రంగాలను, శాస్త్రవేత్తలను స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంగా శాస్త్రీయంగా వర్గీకరించింది. ఈ వర్గీకరణలో 44 సైంటిఫిక్ ఫీల్డ్స్, 174 సబ్ ఫీల్డ్స్‌ను పరిగణనలోనికి తీసుకుని సంబంధిత జాబితాలను స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం విడుదల చేసింది. స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ శాస్త్రవేత్తల జాబితాలో చోటు దక్కించుకున్న ఆచార్యులకు విజ్ఞాన్ సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తదితరులు నగదు బహుమతులు అందించి, అభినందనలు తెలిపారు.

ఆఫ్ఘనిస్థాన్‌కు ట్రంప్ బెదిరింపులు

న్యూయార్క్: ప్రపంచ దేశాలపై వివిధ రూపాల్లో విరుచుకుపడుతున్న అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ఆఫ్ఘనిస్థాన్‌పై తాజాగా బెదిరింపులకు దిగారు. బగ్రామ్ వైమానిక స్థావరాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నట్లు ఇటీవల పేర్కొన్న ఆయన దాన్ని తిరిగి తమకు అప్పగించాల్సిందేనని పేర్కొన్నారు. ఒకవేళ ఇందుకు సిద్ధపడకపోతే ఆఫ్ఘనిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని బెదిరించారు. ఈ మేరకు తన సొంత సామాజిక మాధ్యమ వేదిక అయిన 'ట్రూత్ సోషల్'లో ఆయన పోస్టు పెట్టారు. అఫ్గనిస్థాన్ లోని బగ్రామ్ వైమానిక స్థావరాన్ని నిర్మించిన వారికి అంటే.. అమెరికాకు తిరిగి ఇచ్చేయాలని ట్రంప్ డిమాండ్ చేశారు. అలా చేయకపోతే.. తాను తీసుకునే నిర్ణయం చాలా కఠినంగా ఉంటుందని హెచ్చరించారు. ఇదే విషయంపై ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బగ్రామ్ వైమానిక స్థావరం స్వాధీనం చేసుకునే అంశంపై అఫ్గాన్‌తో చర్చలు జరుపుతామన్నారు. దాన్ని తిరిగి తీసుకుంటామని వారు అలా చేయకపోతే తాను ఏం చేస్తానో ఎవరూ ఊహించలేరని వ్యాఖ్యానించారు.

ట్రంప్ తీరు ఏకపక్షం

(మొదటిపేజి తరువాయి)

పలాయనవాద విధానమనీ, విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి కూడా ప్రతిస్పందన ఆశించినంతగా లేదని విమర్శించింది. ఇది భారత్‌కు అవమానకరమని, ప్రజలకు నిరాశాపూరితమని పొలిట్‌బ్యూరో పేర్కొన్నది. హెచ్-1బీ వీసా హోల్డర్ల ప్రవేశాన్ని పరిమితం చేస్తూ అమెరికా చేసిన ప్రకటన వేలాది మంది నైపుణ్యం కలిగిన భారత నిపుణులను ప్రత్యక్షంగా, తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది వారి కెరీర్లకు అంతరాయం కలిగించటమే కాకుండా వారి కుటుంబాల జీవనోపాధిని కూడా దెబ్బ తీస్తుందని పొలిట్‌బ్యూరో వివరించింది. ఇలాంటి బలవంతపు, అన్యాయమైన చర్యలకు వ్యతిరేకంగా కేంద్రం ఒక బలమైన వైఖరిని తీసుకోవాలని డిమాండ్ చేసింది. అమెరికా ఒత్తిడికి లొంగవద్దని సూచించింది. భారత ప్రజల హక్కులు, ప్రయోజనాలను కాపాడటానికి నిర్ణయాత్మకంగా వ్యవహరించాలని స్పష్టం చేసింది.

సిపిఐ 25వ జాతీయ మహాసభ ప్రారంభం

(మొదటిపేజి తరువాయి)

విమర్శించారు. యువతకు ఇచ్చిన రెండు కోట్ల ఉద్యోగాల హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్న పంజాబ్, జమ్మూకాశ్మీర్ వంటి రాష్ట్రాలకు తగినంత సాయం అందించాలని డిమాండ్ చేశారు.

ఇక సోమవారం కిసాన్ భవన్‌లో ప్రారంభ సమావేశం జరగనుంది. షహీద్ భగత్ సింగ్ మేనల్లుడు ప్రొఫెసర్ జగ్మోహన్ సింగ్ జెండా ఎగురవేయడంతో ఈ సమావేశం ప్రారంభమవుతుంది. ఈ సమావేశంలో డి.రాజాతో పాటు ఇతర పార్టీ జాతీయ నాయకులు ప్రసంగిస్తారు. అలాగే సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబి, ఆర్ఎస్‌పి నాయకులు దీపాంకర్ భట్టాచార్య, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు జి.దేవరాజన్, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ నాయకులు మనోజ్ భట్టాచార్య కూడా ప్రసంగించనున్నారు. సోమవారం నుంచి బుధవారం వరకూ జరిగే చర్చలు, ప్రతినిధుల సమావేశాల్లో రాజకీయ, సామాజిక అంశాలపై దృష్టి పెడతారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు, పంజాబ్‌లో వరద సంక్షోభం వంటి అంశాలతో పాటు సంతాప తీర్మానాలు, రాజకీయ నివేదికలు, సంస్థాగత విషయాలపై చర్చలు జరుగుతాయి. ఈ నెల 25న సెంట్రల్ కంట్రోల్ కమిషన్, నేషనల్ కౌన్సిల్, నేషనల్ ఎగిక్యూటివ్, నేషనల్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ, జాతీయ కార్యవర్గం ఎన్నికలు జరుగుతాయని సిపిఐ నాయకులు తెలిపారు.

గనుల రాయల్టీ ప్రైవేటుకు...

(మొదటిపేజి తరువాయి)

కాలంలో ఎలా ఉంటుందోకూడా తెలియదని ఓ మైనింగు అధికారి వ్యాఖ్యానించారు.

నష్టదాయకంగా ఉంటే ఫ్యాక్టరీలు బంద్ చేస్తాం : యజమానులు

రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన విధానం వల్ల తమకు నష్టదాయకంగా ఉంటే ఫ్యాక్టరీలను మూసేస్తామని చీమకుర్తి ప్రాంత గ్రానైట్ పాలిషింగు యజమానులు చెబుతున్నారు. ప్రభుత్వం హఠాత్తుగా ప్రవేటుకు అప్పగించడంపై శనివారం నాడు చీమకుర్తి సమీపంలోని రామతీర్థంలో ఫ్యాక్టరీల యజమానులు భేటీ అయ్యారు. ప్రవేటు సంస్థ కార్యకలాపాలు తమకు నష్టం కలిగిస్తే రాయి కొనుగోళ్లతోపాటు ఫ్యాక్టరీలను కూడా మూసేస్తామని నిర్ణయించారు.ఎలా వసూళ్లు చేస్తారు? ఇపుడున్న దానికంటే ఎక్కువ వసూళ్లు.

ఉంటే నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రవేటు సంస్థ కార్యకపాలాలు మొదలయ్యాక పరిస్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించండి

(మొదటిపేజి తరువాయి)

నిర్మాణాలను కారుచౌకగా ప్రైవేట్ వారికి అప్పగించే ఈ విధానం ప్రభుత్వ సొమ్మును పెట్టుబడిదారుల పరం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60, 40 శాతం వాటాతో నిర్మించిన ఈ భవనాలను ప్రైవేట్ వారికి 60 ఏళ్లకు లీజుకు ఇవ్వాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఐదు వేల కోట్లు ఒకేసారి గానీ, లేదా రాష్ట్ర బడ్జెట్‌లో ఏడాదికి రూ.600 కోట్లు కేటాయిస్తే ఐదేళ్లలో ఈ భవనాలు పూర్తవుతాయని సూచించారు. విద్య, వైద్యం ప్రభుత్వ అధీనంలో ఉంటేనే మానవ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రభుత్వ పిపిపి విధానానికి వ్యతిరకంగా ప్రజలు, విద్యార్థులు, యువత ముందుకొస్తున్నారని చెప్పారు. స్థానికంగా ఎక్కడికక్కడ ప్రజా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆస్తిని కాపాడుకోవాలని కోరారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి ప్రభుత్వం ప్రైవేట్ వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతి ఇచ్చిందని, ఆ సమయంలో రాష్ట్రంలో పెద్దఎత్తున ఉద్యమాలు జరిగాయని చెప్పారు. ఈ పోరాటం వల్ల జనార్ధన్‌రెడ్డి పదవి పోయిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యమాలే వస్తాయని, ప్రభుత్వం వెంటనే ప్రైవేటీకరణ ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ప్రభుత్వ ఆస్పత్రులు మాత్రమే ప్రజలకు సేవ చేస్తాయనే విషయం అందరికీ అర్థమైందని అన్నారు. విద్య, వైద్యం ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ఉండాలనేది పిడిఎఫ్ విధానమని చెప్పారు.

మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశపెట్టిన సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ కోర్సులను ప్రతిపక్షంలో టిడిపి వ్యతిరేకించడంతోపాటు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రద్దు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రైవేట్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకోవడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. ప్రజాపోరాటాలతో పాటు న్యాయపోరాటం కూడా చేయాలని సూచించారు.

పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రైవేటీకరణకు అప్పగించనున్న వైద్య కళాశాలలు ఎక్కువగా వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్నాయని తెలిపారు. ఇవి పూర్తయితే కళాశాలలతోపాటు ప్రజలకు వైద్య సదుపాయాలు అందించే ఆస్పత్రులు కూడా అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ప్రైవేటీకరణ అయితే విద్యార్థులతో పాటు ప్రజలు కూడా నష్టపోతారని వివరించారు. మెడికల్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఆల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంపద సృష్టిస్తాననే నినాదంతో ముందుకొచ్చిన చంద్రబాబు ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రభుత్వ, ప్రజల సంపదను ప్రైవేటీకరణ చేస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లోని పిపిపి పద్ధతిలో ఎ కేటగిరిలో కనీస ఫీజు రూ.8 లక్షలు, బి కేటగిరీలో రూ.16 లక్షలు, సి కేటగిరీలో రూ.30 లక్షలు చొప్పున ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇలా అయితే డబ్బు ఉంటేనే చదువుకునే పరిస్థితి ఉంటుందన్నారు. ఆర్థిక భారంతోపాటు ప్రతిభ కూడా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య సీట్ల కోసం ప్రైవేట్ కళాశాలలు జాతీయ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసి)కి తప్పుడు లెక్కలు చూపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, వైద్యాన్ని కొనసాగించాలంటూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జనార్ధనరెడ్డి నాలుగు ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు ఇచ్చిన అనుమతికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన ఉద్యమం పెద్దఎత్తున సాగిందని, టిడిపి ప్రధాన కార్యదర్శిగా నాడు చంద్రబాబు ఆ ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తుచేశారు. ప్రజారోగ్య వేదిక అధ్యక్షులు డాక్టర్ ఎంవి రమణయ్య మాట్లాడుతూ వైద్య కళాశాలలు ప్రభుత్వ రంగంలో ఉంటే సేవా దృక్పథం ఉంటుందని, ప్రైవేట్ చేతుల్లో ఉంటే వ్యాపార దృక్పథం ఉంటుందని చెప్పారు. ఇప్పటికే భారంగా ఉన్న వైద్య ఖర్చులు ప్రైవేటీకరణతో భవిష్యత్తులో మరింత భారమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల పేదరికం ఇంకా పెరుగుతుందన్నారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా 15 ఏళ్లుగా ఉన్న చంద్రబాబు నాయుడు ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ తీసుకురాలేదన్నారు. ఇప్పుడు ప్రభుత్వ ఆస్పత్రులను ప్రైవేట్ చేతుల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. సిపిఐ(ఎంఎల్) నాయకులు జాస్తి కిషోర్ బాబు మాట్లాడుతూ ఎన్‌టి రామారావు ప్రైవేట్‌లో ఉన్న వైద్య ఆస్పత్రులను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొస్తే చంద్రబాబు ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్‌కు కట్టబెడుతున్నారని తెలిపారు. సిపిఐ రాష్ట్ర నాయకులు పి జమలయ్య మాట్లాడుతూ ప్రైవేట్ సంస్థలు ప్రజలకు సర్వీస్ చేస్తున్నట్లు చూపించి, వారికి భూములు అప్పగించేందుకే పి4 విధానాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. విద్య, వైద్యాన్ని ప్రైవేట్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తామన్నారు. సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు ప్రసాద్, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు హరినాథ్, ఎంసిపిఐ నాయకులు ఖాదర్ భాషా, సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు రామకృష్ణ, ఎస్‌యుసిఐ నాయకులు సుధీర్, ఆర్ఎస్‌పి నాయకులు రవికాంత్, ఆలిండియా కిసాన్ ఫ్రంట్ నాయకులు వెంకటరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతి దానిని ప్రైవేట్‌కు అప్పగిస్తోందని చెప్పారు. ప్రభుత్వ కళాశాలల ప్రైవేటీకరణ విధానాన్ని నిలదీయాలని కోరారు. ప్రజావైద్యశాల వైద్యులు సుధాకర్, రైతు నాయకులు, వైద్యులు పల్లా రాజమోహన్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టుబడిదారులకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజలకు లబ్ధి చేకూరుస్తునట్లు మోసం చేస్తున్నారని, దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. విద్య, వైద్యం ప్రాథమిక హక్కు అని, వీటిని సాధించుకోవడంలో చాలా వెనకబడి ఉన్నామని తెలిపారు.

దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కె వినయ్‌కుమార్, ప్రత్యేక హోదా సాధన సమితి నాయకులు విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రజారోగ్య వ్యవస్థ చాలా అధ్వానంగా ఉందని విమర్శించారు. వైద్య రంగంపై ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం చూపుతోందని విమర్శించారు. కార్పొరేటీకరణ పెరుగుతున్న తరుణంలో వైద్య విద్య, ప్రజారోగ్యం ప్రభుత్వ పరిధిలోనే ఉండాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె ప్రసన్నకుమార్ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించామని, కర్నూలు జిల్లా ఆదోనిలో పోలీసులు కేసులు కూడా పెట్టారని వివరించారు. ప్రభుత్వం పోరాటాలపై నిర్బంధం విధిస్తోందని, ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెడుతూ ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తోందని తెలిపారు. ఎఐఎస్ఎఫ్ నాయకులు సాయికుమార్ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 107, 108 జిఓలను 100రోజుల్లో రద్దు చేస్తామని చెప్పిన మంత్రి లోకేష్ మాట తప్పారని విమర్శించారు. ప్రొఫెసర్ వసుంధర మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా తీసుకొచ్చిన 17 వైద్య కళాశాలలు పూర్తయినట్లయితే రాష్ట్రం వైద్యరంగంలో చాలా అభివృద్ధి సాధించి ఉండేదని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్ వక్తలను పరిచయం చేసిన ఈ సమావేశంలో వైద్యులు వి సుమ, హష్మి, రఘురాం ప్రసంగించగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు, రైతుసంఘం నాయకులు కేశవరావు, కౌలురైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పిపిపి విధానాన్ని విరమించి 10 వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడపాలని, ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలని, అందుకు అవసరమైన ఉద్యమాలను చేపట్టాలని రౌంట్ టేబుల్ సమావేశం నిర్ణయించింది. ఆదోనిలో విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని సమావేశం డిమాండ్ చేసింది.

జీవన సౌరభం

విజయం కోసం ప్రయత్నించడమే జీవితం కాకూడదు. విలువల కోసం జీవించడమే జీవిత లక్ష్యం కావాలి.

మీ కోసం

తులసి ఆకులు నీళ్లలో వేసుకొని ప్రతిరోజూ తాగుతుంటే గొంతు ఇన్ఫెక్షన్ తగ్గుతుంది.

JEEVANA జీవన the family

జంక్ ఫుడ్



ఒక ఊరిలో ఒక చిన్న పిల్లవాడు ఉన్నాడు. ఆ పిల్లవాని పేరు రిషి. తనకి బయటి ఆహారం అంటే చాలా ఇష్టం. ఒకరోజు రాత్రి పడుకున్నప్పుడు రిషికి కడుపునొప్పి వచ్చింది. 'కడుపునొప్పి, కడుపునొప్పి' అని ఏడ్చాడు. నిద్రలేచిన వాళ్ళ అమ్మ కొన్ని నీళ్లను తాగించింది. అయినా నొప్పి తగ్గలేదు.

ఆటోను పిలిచి హాస్పటల్‌కి తీసుకు వెళ్ళింది. 'బాబుకి ఎప్పుడైనా కడుపునొప్పి వచ్చిందా? ఇదే మొదటిసారా?' అని అడిగారు డాక్టర్. 'ఇదే మొదటిసారి' అని చెప్పింది రిషి వాళ్ళ అమ్మ. డాక్టర్ అన్ని పరీక్షలు చేశారు. కొన్ని మందులు ఇచ్చారు. 'ఒక వారం రోజులు ఈ మందులు వాడండి. వారం తర్వాత మళ్లీ తీసుకుని రండి' అని చెప్పి పంపించేశారు.

కొన్ని రోజుల తర్వాత మళ్లీ 'కడుపునొప్పి' అని ఏడ్చాడు రిషి. అప్పుడు డాక్టర్ 'నువ్వు మందులు వేసుకుంటే కడుపునొప్పి మళ్ళా వచ్చే అవకాశం లేదు. బయట ఆహారం ఏమైనా తింటున్నావా?' అని అడిగారు. మొదట లేదని అడ్డంగా తల ఊపాడు. మెల్లిగా 'అప్పుడప్పుడు బిస్కెట్లు, చిప్స్ తింటాను' అని గొణిగినట్లు చెప్పాడు.

డాక్టరుకి అసలు విషయం అర్థమైంది. 'బయటి ఆహారం తినడం వల్లనే నీకు మళ్ళీ కడుపు నొప్పి వచ్చింది. నువ్వు బయట ఆహారం మానేస్తేనే కడుపు నొప్పి తగ్గిపోతుంది. లేకపోతే ఎన్ని మందులు వాడినా పని చేయవు' అని చెప్పారు. రిషికి తను చేసిన తప్పు ఏంటో తెలిసింది. 'ఇక నుండి బయట దొరికే ఆహారం తినను. అమ్మ చేసినవే తింటాను' అని డాక్టరుతో చెప్పాడు. అన్నట్లుగానే చేశాడు. రిషికి ఇంకెప్పుడూ కడుపునొప్పి రాలేదు.

– శ్రీరాముల మోక్షిత్ చారి, 6వ తరగతి, పీఎంశ్రీ జడ్.పి.హెచ్.ఎస్, కోదాడ, సూర్యాపేట



చుక్కలు కలపండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన అంకెలను వరుసగా కలిపితే అందమైన కుక్కపిల్ల బొమ్మ వస్తుంది. ట్రై చేయండి మరి!

నేను గీసిన బొమ్మ

హెడావ్ వర్షిత్, 7వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లక్ష్మీ పూర్, ఆదిలాబాద్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆమె ధిక్కారం.. గొప్ప మార్పునకు ఆరంభం ...

అమ్మాయి 'వద్దు అందంటే వద్దనే' అర్థం.. అని కచ్చితంగా, కరాఖండిగా చెబుతున్న కాలం ఇది. కానీ, 19వ శతాబ్దంలో అమ్మాయి పరిస్థితి అలా లేదు. వివాహం ఆమె ఎంపిక కాదు. అది ఓ శాసనం. నిండా పదేళ్లు కూడా లేకుండా ఆడపిల్లకి పెళ్లి చేయడం అప్పుడు ఆనవాయితీ. సామాజిక కట్టుబాట్లకి లొంగిపోయిన ఎందరో ఆడపిల్లలు పట్టుమని ఇరవై ఏళ్లు కూడా నిండకుండా రెండు, మూడు గర్భస్రావాలతో, అరడజను మందికి పైగా పిల్లల తల్లులు. ఇంకా ఇలాంటి ఘోరాలు అప్పట్లో ఎన్నో.. ఆ పరిస్థితులని ధిక్కరించడం ఏ అమ్మాయి కలలో కూడా ఊహించని పరిణామం. కానీ, రుక్మాబాయి రౌత్ ఆ పనిచేసింది. బాల్యంలో తనకి జరిగిన వివాహాన్ని రద్దు చేయమని కోర్టుని ఆశ్రయించింది. 'జైలుకైనా వెళతా కాని భర్తతో కాపురానికి వెళ్లన'ని కరాఖండిగా చెప్పింది. ఈ సాహసం చేసినందుకు సమాజం ఆమెని ఎంతో అవమానించింది. అంతకుమించి నిందలు మోపింది. అయినా రుక్మా తన నిర్ణయాన్ని విడిచిపెట్టలేదు. పోరాడింది. సాధించింది. అలా భారత్‌లో తొలి విడాకులు తీసుకున్న మహిళగా చరిత్రల్లో తన పేరుని శాశ్వతంగా లిఖించుకుంది. ఆ రోజు ఆమె తీసుకున్న ఆ నిర్ణయం వెనుక తన ప్రయోజనం కంటే సమాజాన్ని బాగు చేయాలనుకున్న తపనే కనిపిస్తుంది. సెప్టెంబరు 25న ఆమె వర్ధంతి.

రుక్మాబాయి పుట్టేనాటికి ఆమె తల్లి వయసు 15 ఏళ్లు. 1864 జయంతి బాయి, జనార్ధన్ పాండురంగ్ దంపతులకు ఆమె జన్మించింది. రుక్మాకి రెండేళ్లు వచ్చేసరికి తండ్రి చనిపోయాడు. ఆమెకి 8 ఏళ్లప్పుడు తల్లి జయంతిని ప్రముఖ వైద్యుడూ, వృక్ష శాస్త్రవేత్త, సంఘసంస్కర్త అయిన డా. సఖరాం అర్జున్ రెండో వివాహం చేసుకున్నారు. వితంతు వివాహం ద్వారా గొప్ప మార్పుని స్వాగతించిన సఖరాం, జయంతి బిడ్డ అయిన రుక్మాని బాల్య వివాహం నుంచి తప్పించలేకపోయారు.

రుక్మాకి 11 ఏళ్లువచ్చేసరికి తనకంటే 8 ఏళ్లు పెద్దవాడైన దాదాజీ భికాజీతో వివాహం చేశారు. యుక్తవయసు వచ్చిన తరువాతే అత్తింటికి వెళ్లేలా ఒప్పందం పెట్టుకున్నారు. సవితి తండ్రి సఖరాం చొరవతో రుక్మా చదువులో రాణించింది. కానీ, భికాజీ చెడు సావాసాలకు అలవాటు పడ్డాడు. రజస్వల అయిన రుక్మాని కాపురానికి పంపమని ఒత్తిడి చేశాడు. కానీ రుక్మా ససేమిరా అంది. ఆ ధిక్కరణ అప్పట్లో పెద్ద విప్లవం. భర్త ఆజ్ఞాపిస్తే భార్య కాదనడం బరితెగించడం. ఈ ధోరణిని నిరసిస్తూ భికాజీ కోర్టు ద్వారా భార్యని లొంగదీసుకోవాలిని చూశాడు. అయినా రుక్మా భయపడలేదు.

1885లో రుక్మా వర్సెస్ భికాజీ కేసు బొంబాయి హైకోర్టుకి వచ్చింది. ఆమె భర్తతో ఇంటికి వెళ్లాలని, లేనిపక్షంలో జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వచ్చింది. అప్పుడు తాను 'జైలుకైనా వెళతా కానీ, భికాజీతో వెళ్లే ప్రసక్తి లేద'ని రుక్మా గట్టిగా నిలబడింది. ఆ రోజుల్లో ఆ నిర్ణయం తీసుకోవాలంటే ఎంతో ధైర్యం ఉండాలి. మహిళలు కన్నెత్తి చూడడానికి, పన్నెత్తి మాట్లాడానికి వీలు కాని ఆ సమాజంలో రుక్మా తీసుకున్న నిర్ణయం పత్రికల్లో పతాక శీర్షికన అచ్చుయ్యింది. సంస్కర్తలు రుక్మా వైపు నిలబడ్డారు. సనాతన వాదులు తమ వాదనలతో రుక్మాని భయంకరంగా నిందించారు. 'చదువుకున్నందుకే రుక్మా ఇలా మాట్లాడుతోంది. అందుకే ఆడపిల్లలకు చదువు వద్దనేది' అని నీచమైన వాదనలు ముందుకు తెచ్చారు.

హిందూ వివాహచట్టం, బ్రిటీష్ లా అంటూ రుక్మా విడాకుల కేసు కొన్నేళ్లపాటు కోర్టు గదుల్లో నలిగింది. రుక్మాని దారికి తెచ్చుకోవడానికి భికాజీ ఎన్నో ఎత్తుగడలు వేశాడు. తన ఆత్మవిశ్వాసం దెబ్బతినేలా అడుగడుగునా ఎన్నో ప్రతిబంధకాలు సృష్టించాడు. అప్పుడే రుక్మా ఓ సంచలన నిర్ణయం తీసుకుంది. బ్రిటన్ రాణి క్వీన్ విక్టోరియాకి తన పరిస్థితిని తెలియజేస్తూ సుదీర్ఘ లేఖ రాసింది. దేశంలో ఆడపిల్లల పట్ల సమాజం వ్యవహరిస్తున్న తీరుని ఆ లేఖలో ఎండగట్టింది.

బాల్యవివాహాలు అమ్మాయిల శరీరాలని, మనసులని ఎంతలా ఛిద్రం చేస్తున్నాయో సోదాహరణంగా వివరించింది. ఆడపిల్లల భవిష్యత్తుకి, విద్యకి ఆ వివాహాలు ఎంత ప్రతిబంధకంగా నిలుస్తున్నాయో చెప్పింది. రుక్మా చేసిన ఈ సాహసం, ఆ తరువాత ఆమె ఒక్కత్తెకే కాదు, ఎందరో ఆడపిల్లల జీవితాల్లో మార్పుకు నాంది పలికింది.

రుక్మా కేసు కోర్టులో ఉన్నప్పుడు 'ఎ హిందూ గర్ల్' పేరుతో ప్రముఖ వార్తా పత్రికలో ఆమె ఉత్తరాలు రాసింది. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేంత శక్తివంతంగా వాటిని సిద్ధం చేసింది. ఆమె ప్రస్తావించిన రెండు, మూడు వాక్యాలను చదివితే ఆనాటి ఆడపిల్లల దుర్భర పరిస్థితులు అర్థమవుతాయి. 'ఈ వివాహాలతో మేము చదువు విలువ తెలుసుకునే సమయానికి బడి మానేస్తున్నాం. పద్నాలుగో ఏడు రాకముందే తల్లులం అవుతున్నాం. చదువుకోవాలన్న తపన ఉన్న ఎంతోమంది ఆడపిల్లలని ఈ సాంప్రదాయం జీవచ్ఛవాలుగా చేస్తోంది. అలాంటి ఎందరో ఆడపిల్లల్లో నేను ఒకదాన్ని. ఈ దురాచారం నా జీవితంలోని అన్ని సంతోషాలని సర్వనాశనం చేసింది. ఇంకా ఇది నా జీవితంలో అన్నింటి కంటే ముఖ్యమనుకున్న విద్యని దూరం చేసేందుకు ప్రయత్నించింది. కాబట్టి పెళ్లి చేసుకునే ఆడపిల్లల కనీస వయసుని పెంచమ'ని ఆ లేఖల్లో సూచించింది. ఈ వ్యాఖ్యలు సమాజంలో పెద్ద చర్చకి తెరతీశాయి.

1891లో 'ఏజ్ ఆఫ్ కన్సెంట్' చట్టం వచ్చేందుకు రుక్మా కేసు దారితీసింది. వివాహం చేసుకునే అమ్మాయి కనీస వయసుని పెంచుతూ ఆ చట్టం తెచ్చారు. ఇది రుక్మా సాధించిన అసామాన్య విజయం. ఎందరో ఆడపిల్లలకు గొప్ప వరంగా మారిన అవకాశం.

రుక్మా గురించి ఇక్కడివరకే తెలుసుకుంటే సరిపోదు. ఆ తరువాత ఆమె సాగించిన జీవితం కూడా ఎంతో ఆదర్శప్రాయం. విద్యలో రాణించిన రుక్మా వైద్య విద్య అభ్యసించేందుకు లండన్ వెళ్లింది. 1893లో డాక్టర్‌గా భారత్‌లో తన ప్రయాణం మొదలుపెట్టింది. దశాబ్దాలపాటు వైద్య సేవలు అందించింది. రిటైర్డ్ అయ్యేనాటికి సూరత్ మహిళా ఆస్పత్రికి చీఫ్ మెడికల్ ఆఫీసర్ బాధ్యతలు నిర్వర్తించింది. మహిళలు నాలుగ్గోడల మధ్య నలిగిపోయే మర మనుషులు కాదని, సైన్స్, వైద్య ప్రపంచంలో నిర్విరామంగా సేవలు అందించే సత్తా కలవారిని నిరూపించిన తొలితరం మహిళా వైద్యుల్లో ఒకరిగా రుక్మాని ఈ చరిత్ర గుర్తుంచుకోవాలి.

రుక్మా ధిక్కారం.. సమాజాన్ని ముందుకు నడిపించిన గొప్ప మార్పు. ముంబయి కోర్టు నుంచి లండన్ రాణి టేబుల్ వరకు తీసుకెళ్లిన సాహసం.

రుక్మా తిరస్కరణ.. ఆడపిల్లల వివాహ కనీస వయస్సుకే పరిమితం కాదు. వారి భవిష్యత్తు తరాల ముందడుగు.

దసరా బరిలో ఓజీ, కాంతారా 2

దసరా పండగ వచ్చేస్తోంది. ఈ సెలవు రోజుల్లో జనాన్ని సంతోషపెట్టటానికి సినిమాలు కూడా సిద్ధమవుతున్నాయి. టీవీలు ఇచ్చే వినోదంతోపాటుగా థియేటర్లలో వచ్చే పెద్ద సినిమాల హంగామా అంతా ఇంతా కాదు. ఈ ఏడాది పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) బరిలో కొస్తున్న పెద్ద సినిమా. ఈనెల 25న ఈ సినిమా విడుదల కానుంది. గ్రాఫిక్స్ పనులు పూర్తికాని కారణంగా బాలకృష్ణ 'అఖండ 2', సాయి దుర్గాతేజ్ నటించిన 'సంబరాల యేటిగట్టు' సినిమాల విడుదలలు వాయిదా పడ్డాయి. కన్నడ నటుడు రిషబ్‌శెట్టి నటించిన 'కాంతార : చాప్టర్ 1' ప్రీక్వెల్‌గా అక్టోబర్ 2న దసరారోజు విడుదల కానుంది.

ఓజీకి లైన్‌క్లియర్ : ఓజీతోపాటుగా నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ–2' సినిమా దసరాకు విడుదల కావాల్సివుంది. గ్రాఫిక్స్ పనులు పెండింగ్‌లో ఉండటంతో వాయిదా పడింది. దీంతో 'ఓజీ' సినిమాకు లైన్ క్లియర్ అయినట్లే. "నెత్తురు మరిగిన హంగ్రీ చీతా... శత్రువును ఎంచితే మొదలు వేట... చూపుగాని విసిరితే ఓర కంట... డెత్ కోట కన్ఫమ్ అంట...' అంటూ విడుదలైన పాట సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా, సుజీత్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. ప్రియాంక మోహన్ కథానాయిక. ఇమ్రాన్ హష్మీ ముఖ్య భూమిక పోషించారు. డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్నారు. చిత్రం విడుదల సందర్భంగా ప్రచార కార్యక్రమాలు ఊపందుకొన్నాయి. ఈ చిత్రంలో ప్రకాష్‌రాజ్ పోషించిన సత్య దాదా పాత్ర లుక్ ఆకట్టుకునేలా ఉంది. ఈ చిత్రానికి తమన్ స్వరకర్త. ఓజీ సినిమా టికెట్ ధరలను పెంచుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చాయి. స్పెషల్ ప్రీమియర్ షోకు అధికారులు అనుమతి ఇచ్చారు. తెలంగాణాలో సెప్టెంబర్ 24 రాత్రి 9 గంటలకు స్పెషల్ ప్రీమియర్‌కి అనుమతిచ్చారు. టికెట్ రేటు రూ. 800గా ఖరారు చేశారు. 10 రోజుల పాటు టికెట్ రేట్లు పెంచుకునే అవకాశం ఇచ్చారు. సింగిల్ స్క్రీన్ రూ.100, మల్టీప్లెక్స్ రూ.150గా ఫైనల్ చేశారు. ఏపీలో ఏకంగా బెనిఫిట్ షో టికెట్ ధరలను రూ.1000 వసూలు చేసుకునేందుకు అనుమతులిచ్చారు. అర్ధరాత్రి ఒంటి గంటకు బెనిఫిట్ షోలు ప్రదర్శించుకోవచ్చని ఆదేశాలు జారీ చేశారు. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.125, మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 ఒక్కో టికెట్‌పై పెంపునకు అనుమతులు జారీ చేశారు. శుక్రవారంనాడు ఈ సినిమా నుంచి పవన్ పాడిన 'వాషి యో వాషి' అనే ప్రత్యేక గీతాన్ని తాజాగా చిత్ర బృందం ఆవిష్కరించింది.

అఖండ 2 వాయిదా : కథానాయకుడు బాలకృష్ణ నటించిన సీక్వెల్ మూవీ 'అఖండ 2'. దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో అఖండ హిట్ మూవీగా నిలిచింది. దానికి సీక్వెల్‌గా 'అఖండ 2: తాండవం' తెరకెక్కింది. గ్రాఫిక్స్ వర్క్స్ పూర్తికాకపోవటంతో ఈ సినిమా విడుదల వాయిదా పడింది. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో రామ్ ఆచంట, గోపి ఆచంట ఈ సినిమాను నిర్మించారు. సంయుక్త, ఆది పినిశెట్టి ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు. డిసెంబరు 4 లేదా 5 తేదీల్లో ఈ సినిమా విడుదల అవుతుందని అంటున్నారు.

సంబరాల ఏటిగట్టు : సాయి దుర్గా తేజ్ నటించిన చిత్రం 'సంబరాల ఏటిగట్టు (ఎస్‌వైజి)' కూడా తొలుత దసరా బరిలో నిలిచిన సినిమానే. ఈనెల 25న విడుదల చేస్తామని చిత్ర యూనిట్ తొలుత ప్రకటించింది. పవన్ కళ్యాణ్ 'ఓజీ' మూవీ ఉండటంతో వాయిదా పడుతుందని అంతా భావించారు. మూవీ సీజీ వర్క్స్ పూర్తి కాకపోవడం, ఇతర కారణాలతో రిలీజ్ వాయిదా పడింది. ప్రపంచస్థాయి టెక్నికల్ ప్రమాణాలతో ఈ చిత్రాన్ని



రూపొందిస్తున్నామని దర్శక నిర్మాతలు వెల్లడించారు. దర్శకుడు రోహిత్ కెపి తన డ్రీమ్ ప్రాజెక్టుగా సిల్వర్ స్క్రీన్‌పై ఆవిష్కరించేందుకు ఏళ్లతరబడి వర్క్ చేస్తున్నారు. ఎప్పుడు విడుదల చేస్తామనేది చిత్ర యూనిట్ ఇంకా ప్రకటించలేదు.

దసరా రోజునే 'కాంతార 1' : కన్నడ నటుడు రిషబ్‌శెట్టి నటించిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్‌గా వస్తున్న సినిమా 'కాంతార : చాప్టర్ 1'. అక్టోబర్ రెండోతేదీన ఈ సినిమా విడుదల కానుంది. హోంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. రుక్మిణి వసంత్ కథానాయిక. భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కాబోతుంది. కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

పాక్‌పై మరో ఘన విజయం

6 వికెట్లతో భారత్ సాధికార గెలుపు

దుబాయ్: ఆసియా కప్ సూపర్ ఫోర్‌లో భాగంగా ఆదివారం మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై భారత్ 6 వికెట్లతో సాధికార విజయం సాధించింది. ముందు బంతితో, తరువాత బ్యాట్‌తో పాకిస్తాన్‌పై పూర్తి ఆధిపత్యం సాధించింది. పాక్ విధించిన 172 పరుగుల లక్ష్యాన్ని భారత్ ఇంకా ఏడు బంతులు మిగిలి ఉండగానే నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. భారత్‌లో ముందుగా ఓపెనర్ అభిషేక్ శర్మ పాక్ బౌలర్లుకు చుక్కలు చూపాడు. ఇన్నింగ్స్ తొలి బంతినే సిక్స్ మలిచి తాను క్రీజ్‌లో ఉన్నంత వరకూ ఆదే జోరు (74 పరుగులు, 39 బంతుల్లో ఐదు సిక్స్‌లు, నాలుగు ఫోర్లు) చూపాడు. అతనికి తోడుగా శుభమ్ గిల్ (47 పరుగులు, 28 బంతుల్లో 8 ఫోర్లు) ధాటిగా ఆడాడు. దీంతో ఈ జోడీ తొలి వికెట్‌కు పది ఓవర్లలోపే 105 పరుగులు జోడించింది. గిల్ అవుట్‌తో క్రీజ్‌లోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గోల్డెన్ డక్‌గా అవుటయ్యాడు. ఈ దశలో సంజు శాంసన్ (13) నిరాశపర్చినా తిలక్ వర్మ (30 పరుగులు, 19 బంతుల్లో రెండు సిక్స్‌లు, రెండు ఫోర్లు)–హార్దిక్ పాండ్యా (7 బంతుల్లో ఒక ఫోర్‌తో ఏడు పరుగులు) లాంఛనం పూర్తి చేశారు. అభిషేక్ వర్మ ప్లేయర్ ఆఫ్ మ్యాచ్‌గా నిలిచాడు. ఆదివారం మ్యాచ్‌లో ముందుగా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 171 పరుగులు చేసింది. జట్టులో ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ (58 పరుగులు, 45 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధశతకంతో రాణించాడు. ఫకార్ జమాన్ (15), సైమ్ అయూబ్ (21), నవాజ్ (21), ఫహీమ్ అష్రఫ్ (20), సల్మాన్ (17) పరుగులు చేశారు. భారత్ బౌలర్లలో శివమ్ దూబె 2 వికెట్లు పడగొట్టగా.. హార్దిక్, కుల్‌దీప్ చెరో వికెట్ తీశారు.

బ్యాటింగ్ ప్రారంభించిన పాక్‌కు ఆదిలోనే హార్దిక్ పాండ్య కళ్లెం వేశాడు. మూడో ఓవర్లో శాంసన్‌కు క్యాచ్ ఇచ్చి ఓపెనర్ ఫకార్ జమాన్ వెనుదిరిగాడు. తొలి డౌన్‌లో వచ్చిన అయూబ్‌తో కలిసి మరో ఓపెనర్ ఫర్హాన్ ఇన్నింగ్స్ నిర్మించాడు. రెండో వికెట్‌కు వీరిద్దరూ కలిసి 93 పరుగులు జోడించారు. 11వ ఓవర్లో శివమ్ దూబె బౌలింగ్‌లో అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చి అయూబ్ పెవిలియన్ బాట పట్టాడు. అక్కడికి స్వల్ప వ్యవధిలోనే తలత్ (10) కూడా వెనుదిరిగాడు. ఓ వైపు వికెట్లు కోల్పోతున్నా.. ఫర్హాన్ మాత్రం క్రీజులో నిలదొక్కుకుంటూ అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. జట్టు స్కోరు 115 పరుగుల వద్ద సూర్యకుమార్ యాదవ్‌కు క్యాచ్ ఇచ్చి ఫర్హాన్ ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన నవాజ్ (21) రనౌట్‌గా వెనుదిరిగాడు. చివర్లో సల్మాన్, అష్రాఫ్ కీలక ఇన్నింగ్స్ ఆడటంతో పాక్ చెప్పుకోదగ్గ లక్ష్యాన్ని భారత్ ముందు నిలిపింది.

బిసిసిఐ అధ్యక్షుడగా మిథున్ మన్హాస్!

- కోశాధికారిగా రఘురాం భట్

న్యూఢిల్లీ : భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) ఆఫీస్ బేరర్లుగా ఇద్దరు మాజీ క్రికెటర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందు కు రంగం సిద్ధమైంది. ఢిల్లీ మాజీ కెప్టెన్ మిథున్ మన్హాస్ అధ్యక్షుడిగా, మాజీ స్పిన్నర్ రఘురాం భట్ కోశాధికారిగా రానున్నారు. బీసీసీఐ ఈ నెల 28న ముంబయిలోని ప్రధాన కార్యాలయంలో జరిగే వార్షిక సర్వ సభ్య సమావేశంలో (ఏజీఎం)లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనుంది. కొంత కాలంగా బీసీసీఐ ఆఫీస్ బేరర్ల పదవులు ఓటింగ్ అవసరం లేకుండానే ఏకగ్రీవం అవుతున్నాయ. ఈ సారి సైతం అదే సంప్రదాయం కొనసాగనుంది. శనివారం న్యూఢిల్లీలో జరిగిన ఓ కీలక సమావేశంలో ఆఫీస్ బేరర్లుగా ఎవరు నామినేషన్ వేయాలనే అంశంపై చర్చించారు. ఐసీసీ చైర్మెన్ జై షా సహా దేవాజిత్ సైకియా, రాజీవ్ శుక్లా, అరుణ్ కుమార్ ధుమాల్, రోహన్ జైట్లీ, నిరంజన్ షాలు ఈ భేటీకి హాజరయ్యారు. అధ్యక్షుడిగా మిథున్ మన్హాస్, కార్యదర్శిగా దేవాజిత్ సైకియా, ఉపాధ్యక్షుడిగా రాజీవ్ శుక్లా, కోశాధికారిగా రఘురాం, సంయుక్త కార్యదర్శిగా ప్రభుతేజ్ భాటియా, అపెక్స్ కౌన్సిల్ సభ్యుడిగా జైదేవ్ నిరంజన్ షా నామినేషన్లు దాఖలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. మిథున్.. జమ్ము కశ్మీర్‌లో జన్మించినా ఢిల్లీ తరపున దేశవాళీ క్రికెట్‌లో ఆడాడు. బీసీసీఐ 2021లో నియమించిన జమ్ము కశ్మీర్ క్రికెట్ సంఘం అడ్‌హాక్ కమిటీలో సభ్యుడిగా కొనసాగుతున్నాడు.

సాత్విక్ జోడీ రన్నరప్

- వరల్డ్ నం.1 చేతిలో ఓటమి
- చైనా మాస్టర్స్ సూపర్ 750

షాంఘై (చైనా) : భారత బ్యాడ్మింటన్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడి, చిరాగ్ శెట్టి జోడీ వరుసగా రెండోసారి ఓ టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలిచారు. ఆదివారం షాంఘైలోని షెంజెన్ ఎరినాలో జరిగిన చైనా మాస్టర్స్ సూపర్ 750 పురుషుల డబుల్స్ ఫైనల్లో వరల్డ్ నం.7 సాత్విక్, చిరాగ్‌లు పరాజయం పాలయ్యారు. వరల్డ్ నం.1 దక్షిణ కొరియా షట్లర్లు కిమ్, సియోలు వరుస గేముల్లోనే గెలుపొందారు. 45 నిమిషాల్లో ముగిసిన టైటిల్ పోరులో 21–19, 21–15తో కిమ్, సియోలు విజయం సాధించి టైటిల్ దక్కించుకున్నారు. గత వారం హాంగ్‌కాంగ్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన సాత్విక్, చిరాగ్‌లు తాజాగా చైనా మాస్టర్స్‌లోనూ టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచారు. మహిళల సింగిల్స్‌లో యంగ్, మెన్స్ సింగిల్స్‌లో వెంగ్ హాంగ్ యాంగ్ చాంపియన్లుగా నిలిచారు.

పోరాడినా..! : సాత్విక్, చిరాగ్‌లు ఈ ఏడాది ఆరంభంలో ఆశించిన ప్రదర్శన చేయలేదు. కొన్ని నెలల కిందట ర్యాంకింగ్స్‌లోనూ వరల్డ్ నం.27కు పడిపోయారు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో ఇబ్బంది పడ్డారు. ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో కాంస్య పతకంతో పుంజుకున్న సాత్విక్, చిరాగ్‌లు.. అదే జోరు కొనసాగిస్తున్నారు. ఆ తర్వాత హాంగ్‌కాంగ్, చైనా మాస్టర్స్‌లో మెప్పించారు. ప్రపంచ మేటీ షట్లర్లతో సమవుజ్జీలుగా నిలిచే ప్రదర్శన కనబరుస్తున్నారు. వరుస గేముల్లో ఓడినా.. సాత్విక్, చిరాగ్ ఆటలో గణనీయమైన మార్పు కనిపించింది. సాత్విక్ కచ్చితమైన స్మాష్‌లు కొడుతుండగా.. చిరాగ్ డిఫెన్స్‌లో మునుపటి ఫామ్ కనబరుస్తున్నాడు. ఆదివారం నాటి ఫైనల్లో ఈ మెరుగుదల కనిపించినా.. వరల్డ్ నం.1 జోడీ మరింత మెరుగైన ఆటతీరు కనబరిచింది. తొలి గేమ్‌లో 11–7తో విరామ సమయానికి ముందంజలో నిలిచిన సాత్విక్, చిరాగ్ ఆ తర్వాత పట్టు కోల్పోయారు. 15–15తో స్కోరు సమం చేసిన కిమ్, సియోలు ఒత్తిడిలో పైచేయి సాధించారు. 19–19తో స్కోరు సమం కాగా.. వరుసగా రెండు పాయింట్లు సాధించిన కిమ్, సియో తొలి గేమ్ ఖాతాలో వేసుకున్నారు. రెండో గేమ్‌లో ప్రథమార్థం నువ్వా నేనా అన్నట్టు సాగింది. 11–10తో కిమ్, సియోలు పైచేయి సాధించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68